వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 138 విశాఖపట్నం, 10 మార్చి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తోంది: వీర్రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లా సన్సు బే కాలనీ లో గల బీజేపీ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు నెరవేరక పోవడంతో ఉద్యోగులు రాజకీయ పార్టీల మాదిరిగా ఉద్యమాలు చేయాల్సి రావడం గతంలో ఎప్పుడు చూడలేదు అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులను దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ ము ఉద్యోగుల ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తుంది. ఉద్యోగుల పోరాటానికి బీజేపీ అండగా వుంటుంది అని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలు దృష్ట్యా ఉద్యోగులకు కొన్ని హామీలు ఇచ్చింది అన్నారు. ప్రజల కోసం పని చేసే ఉద్యోగులు డిమాండ్ల విషయంలో ప్రభుత్వానికి లొంగి పోవద్దు అని సూచించారు. ఉద్యోగుల సర్వీస్ ప్రభుత్వానికే గాని వైసీపీ కి కాదు అన్నారు. ఉపాధ్యాయులు బదిలీల కోసం కోర్టుని ఆశ్రయించారు అని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా డీ ఏ మాట దేవుడెరుగు జీతాలు వస్తె చాలు అన్నట్టుగా వున్నారు. సలహా దారులు మాత్రం సకాలంలో జీతాలు పొందుతున్నారు అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వల్ల ప్రజలకు కలిగే ఉపయోగం ఏమిటి అన్నది శ్వే త పత్రం ప్రకటించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు నుంచి బీజేపీ శ్రేణులు విజయం దిశగా పని చేస్తున్నాము అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును బీజేపీ కి అనుకూలంగా మార్చుకుంటున్నాము అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజల్లో ప్రచారం చేస్తాం అన్నారు.

(మిగతా 2లో)

500 కిలోమీటర్లు దాటిన నారా లోకేష్ పాదయాత్ర

మదనపల్లి : టీడీపీ నేత నారా లోకేష్ .. వైసీపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా యువగళం పాదయాత్ర చేపట్టారు. ఈ ఏడాది జనవరిలో కుప్పంలో ప్రారంభించిన ఈ యాత్ర ఇవాళ 500 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లె నియోజకవర్గంలో లోకేష్ ఈ మైలురాయిని అధిగమించారు.

నారా లోకేష్ పాదయాత్ర ఇవాళ మదనపల్లె నియోజకవర్గంలో ఉదయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిన్నతిప్ప సముద్రం వద్ద లోకేష్ 500 కిలోమీటర్ల మైలురాయిని అధిగమించారు. ఈ సందర్భంగా స్థానికంగా టమోటా రైతులకు ఆయన ఓ హామీ ఇచ్చారు. అలాగే ఈ మైలురాయి గుర్తుండిపోయేలా ఓ శిలాఫలకాన్ని సైతం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

లోకేష్ తన పాదయాత్ర 500 కి.మీ.దాటిన సందర్భంగా మదనపల్లె నియోజకవర్గంలో టమోటా రైతుల కోసం టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటుకి హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఈ మేరకు హామీలు అమలు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ హామీకి గుర్తుగా శిలాఫలకం కూడా ఆవిష్కరించారు. దీంతో స్థానిక టమోటా రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు

ఏపీలో 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

ఏపీ 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవానందరెడ్డి విడుదల చేశారు. 2023 ఏప్రిల్ 3 నుంచి నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. రెగ్యులర్, ఓరియంటల్, ఒకేషనల్ విద్యార్థులకు షెడ్యూల్ విడుదలైంది.

2023 ఏప్రిల్ 3వ తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి.ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి.

ఏప్రిల్ 3న గ్రూప్ ఏ విభాగంలో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష జరుగుతుంది. రెగ్యులర్ విద్యార్థులకు 10మార్కులకు, ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సులకు 70మార్కులకు నిర్వహిస్తారు.

ఏప్రిల్ 6వ తేదీన సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరుగుతుంది. ఏప్రిల్ 8న ఇంగ్లీష్, ఏప్రిల్ 10వ తేదీన లెక్కలు, ఏప్రిల్ 13న సామాన్య శాస్త్రం, ఏప్రిల్ 15న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగుతాయి.

ఏప్రిల్ 17న కంపోజిట్ కోర్సుల్లో ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్ష జరుగుతుంది. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 11.15 గంటల వరకు 30 మార్కులకు ఈ పరీక్ష జరుగుతుంది.

ఓరియంటల్ సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ కోర్సుల్లో భాగంగా ఏప్రిల్ 17న సంస్కృతం, అరబిక్, పర్షియన్ కోర్సుల్లో 100మార్కుల పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనుంది.

ఏప్రిల్ 18న ఓరియంటల్ లాంగ్వేజ్ కోర్సుల్లో

(మిగతా 2లో)

"అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు" పుస్తకం ఆవిష్కరించిన జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని " ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు, వీర వనితలు " పుస్తకాన్ని ఆవిష్కరించిన గౌరవ రాజ్య సభ సభ్యులు జీవిఎల్ నరసింహా రావు .

ఆజాదికి అమృత్ మహోత్సవ 75వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన ప్రధాన మంత్రి యువ మెంటార్ షిప్ కార్యక్రమంలో భాగంగా , విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి దేవరకొండ ప్రవీణ్ కుమార్ రచించిన " ఆంధ్రాలో అజ్ఞాత స్వాతంత్రియ వీరులు , వీర వనితలు " పుస్తకాన్ని గౌరవ రాజ్య సభ సభ్యులు జీ వి ఎల్ నరసింహ రావు లా సన్సు బే కాలనీలో గల తన క్యాంపు కార్యాలయంలో నేడు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జీవిఎల్ మాట్లాడుతూ

(మిగతా 2లో)

అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పాటించాలి: సీఎం

తాడేపల్లి: విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, స్మృతివనం పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. స్మృతివనంతో పాటు విగ్రహం నిర్మాణ పనులపై సీఎంకు అధికారులు వివరాలు అందించారు. స్మృతివనం ప్రాంగణంలో పనులు చురుగ్గా జరుగుతున్నాయన్న అధికారులు.. అన్ని స్లాబ్ వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు.

ప్రాంగణంలో ఒక కన్వెన్షన్ సెంటర్ కూడా వస్తుందని, విగ్రహ విడిభాగాలు ఇప్పిటికే సిద్ధంగా ఉన్నాయని, ఒక్కొక్కటిగా అమర్చుకుంటూ మొత్తం 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. విగ్రహ నిర్మాణంలో 352 మెట్రిక్ టన్నుల ఉక్కు, 112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు.. సీఎంకు వివరించారు.

అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు శాశ్వతమైన ప్రాజెక్టు అని, పనులు కూడా అంతే నాణ్యతతో ఉండాలని సీఎం జగన్ అన్నారు. "విజయవాడకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేలా నిర్మాణాలు ఉండాలి. స్మృతివనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటర్‌కూడా అత్యంత ప్రధానమైనది. నిర్మాణంలో నాణ్యతతో పాటు, సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలి. పనుల పర్యవేక్షణకోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి" అని సీఎం జగన్ సూచించారు.

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ జి విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎస్ఈఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ధిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి సృజన, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుంత్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో అనధికారిక బోర్డులను తొలగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బీచ్ రోడ్డులోని అనధికారిక బోర్డులను తొలగించాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పట్టణ ప్రణాళికాధికారిని ఆదేశించారు. గురువారం రెండవ జోన్ లో 8, 9 వార్డుల నందు ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సీతకొండ "వ్యూ" పాయింట్, గుడ్డవాని పాలెం అమ్మవార్ల గుడి ప్రాంగణం, సాగర్ నగర్ బీచ్, ర్యాడిసన్ బ్లూ హొటల్ తదితర బీచ్ ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జి-20 సదస్సు జరగబోతున్న దృష్ట్యా బీచ్ రోడ్డులో వున్న అనధికార బోర్డులు తొలగించాలని, సీతకొండ "వ్యూ" పాయింట్ ల వద్ద సుందరీకరణ, విద్యుత్ అలంకరణ పనులు, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, బీచ్ రోడ్డు "వ్యూ" పాయింట్ ల వద్ద వెండింగ్, పార్కింగ్, ప్లాంటేషన్ పనులు లైటింగ్ పనులు ప్రణాళికా పద్ధతిలో ఉండేలా చర్యలు చేపట్టాలని, ర్యాడిసన్ బ్లూ హొటల్ ప్రాంతంలో చెట్లను ఆకర్షణీయంగా ట్రిమ్మింగ్ చేయించాలని, సాగర్ నగర్ పరిసర ప్రాంతాలలో సెంటర్ మీడియన్లలో, పారిశుధ్యం, పచ్చదనం, విద్యుత్ దీపాలు ఏర్పాటు తదితర పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బ్లూ మూన్ హొటల్ వద్ద కొండపై సూచించిన ప్రదేశంలో ఆకర్షణీయంగా సుందరీకరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీతకొండ నుండి ర్యాడిసన్ బ్లూ హొటల్ వరకు ఫుట్ పాత్ లు, పార్కింగ్ రోడ్లు, ఆకర్షణీయమైన పెయింటింగులు, విద్యుత్ దీపాలంకరణ, ప్లాంటేషన్ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజును, రెండవ జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిని కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో

(మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 26-03-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

(మొదటి పేజీ తరువాయిలు)

ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తోంది: వీర్రాజు

దేవాదాయశాఖ ను ప్రభుత్వం దేవ ఆదాయ శాఖగా మార్చేశారు అని ఎద్దేవా చేశారు. అన్నవరం, సింహాచలం, శ్రీ శైలం దేవస్థానం లకు నిధులు కేంద్రం ఇస్తుంది అని గుర్తు చేశారు. దేవాలయాలపై దాడులు చేసిన నిందితులను అరెస్ట్ చేయడం లేదు అని దుయ్యబట్టారు.

మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పి విష్ణు కుమార్ రాజు, బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం రవింద్ర, అనకాపల్లి ఇంచార్జి శ్రీ ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నాగేంద్ర పాల్గొన్నారు.

ఏపీలో 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల

మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2 పరీక్షను సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషల్లో నిర్వహిస్తారు. ఒకేషనల్ కోర్సుల్లో థియరీ పరీక్షలు కూడా అదే రోజు జరుగుతాయి.

ఎస్సెస్సీ విద్యార్థులలో పాటు ఓరియంటల్ కోర్సు విద్యార్థులకు ప్రధాన కోర్సు సబ్జెక్టు పేపర్లు ఒకే విధంగా ఉంటాయని విద్యాశాఖ తెలిపింది. పరీక్షల టైమ్ టేబుల్ ఖరారు చేసిన నేపథ్యంలో పబ్లిక్ సెలవులు, సాధారణ సెలవులు ప్రకటించినప్పటికీ ఆరోజుల్లో పరీక్షలు మాత్రం యథావిధిగా జరగనున్నాయి. సవైన ప్రశ్నపత్రాలను ఎంచుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదే. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల మార్పును ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించరు. ఏపీ పదో తరగతి పరీక్షలకు హాజరయ్యేందుకు 6.60లక్షలమంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.

"అజ్ఞాత స్వాతంత్ర్య వీరులు" పుస్తకం ఆవిష్కరించిన జీవీఎల్

దేశ స్వాతంత్ర ఉద్యమంలో కొట్లాది సమరయోధుల త్యాగధనుల పోరాట ఫలితము , బలిదానమే నేటి మన స్వేచ్ఛ భారతమని అన్నారు . ప్రధాని మోడీ తలపెట్టిన నాటి త్యాగధనులను స్మరించుకొని వీరి పోరాట పటిమను నేటి యువతరానికి ఆదర్శవంతంగా తెలియ చేయాలనీ సంకల్పం తో ప్రారంభించిన ఈ యజ్ఞంలో పదహారు వేలమంది యువ రచయితలు పాల్గొనగా , వీరిలో దేశ వ్యాప్తంగా 75 మందిని ఎంపిక చేశారు.ఆంధ్ర ప్రదేశ్ లో ముప్పయి మంది అజ్ఞాత సమర యోధుల చరిత్రను ఈ పుస్తకం లో పొందుపర్చారు. ఈ సందర్భముగా పుస్తక రచయితను శ్రీ జి వి ఎల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవి కుమార్ మొదలు వారు పాల్గొన్నారు .

జీచ్ రోడ్డులో అనధికారిక బోర్డులను తొలగించండి

పట్టణ ప్రణాళి కాధికారి బి నురేష్ కుమార్, డిడి (హార్టికల్చర్) ఎం. దామోదర రావు, జ-20 సందస్సు లైజనింగ్ ఆర్కిటెక్చర్ చక్రపర్తి, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, ఎఎంటిహెచ్ డాక్టర్ ఎస్ కిషోర్, డిసిపి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 13వ తేదీన జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి గురువారం పరిశీలించారు. వెబ్ కాస్టింగ్, పేపర్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ చేసే ఏఎంఎ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సామగ్రి పంపిణీకి చేస్తున్న ఏర్పాటులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉదయం ఎన్ని గంటలకు ప్రారంభించాలి ఎన్ని గంటల లోగా పూర్తి చేయాలి, వాహనాల ఏర్పాటు బందోబస్తు మొదలైన వాటిపై సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ ఆయన మధ్యాహ్నం పాల్గొన్నారు. తరువాత జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి నోడల్ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి వారందరికీ తగిన సూచనలు చేశారు.

విశాఖ డెయిరీ ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శారదానగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ లో విశాఖ డెయిరీ పార్లర్ ని ప్రముఖ మూవీ డైరెక్టర్ నక్కిన త్రినాథ రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.త్రినాథ్ మాట్లాడుతూ నా అభిమానిని ఇలా చూడడం ఆనందంగా ఉందని చెప్పారు. వ్యాపార అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ మేనేజర్ సూర్య ప్రకాష్ మార్కెటింగ్ ఆఫీసర్ ఈశ్వర్ సూపర్వైజర్స్ మూర్తి ఐస్ క్రీమ్ మేనేజర్ సత్యనారాయణ గ్రామ పెద్దలు సర్పంచ్ లక్ష్మి ప్రసన్న మండల కార్యదర్శి బి శెట్టి జగన్ జడ్పిటిసి భిసెట్టి సత్యవతమ్మ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .పార్లర్ ప్రొపరేటర్ సాయి విశ్వేశ్వరరావు వచ్చిన అతిథులకు సాదర స్వాగతం పలికారు . గ్రామ పెద్దలు రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న సీతంరాజు సుధాకర్ కు మద్దతుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. వైసీపీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో కసింకోటలోని రెల్లివీధి, కస్పావీధి, గవరపేట, ఇంద్రకాలనీ తదితర ప్రాంతాలలో గురువారం మంత్రి అమర్నాథ్ ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల వద్దకు వెళ్లి సీతంరాజు సుధాకర్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ కు ఓటు వేయాలని కోరారు.

మంత్రి అమర్నాథ్ వెంట కసింకోట జెడ్పిటిసి శ్రీధర్ రాజు, కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, కసింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, కసింకోటి సర్పంచ్ మంత్రి జయరజని, అనకాపల్లి ఎంపీపీ గొర్ల సూరిబాబు, మలసాల కిషోర్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పంక యశోధర రవి, దాసరి బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిపై అవగాహన పెంచుకోవడం అవసరం: డాక్టర్. రవి రాజు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): మన దేశంలో కిడ్నీ వ్యాధి తీవ్రత పెరుగుతుందని ఈ వ్యాధి బారిన పడకుండా దీని పట్ల అవ గాహన పెంచుకోవడం అవసరమని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్. టి. రవిరాజు అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ కార్యక్రమాన్ని పుర స్కరించుకొని అరిలోవ అపోలో వైద్యులు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ మధుమేహం అధిక రక్తపోటు వలన కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉందని, సి కే డి స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ముందుగా కిడ్నీ వ్యాధిని గుర్తిం చవచ్చు న్నారు. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీకి సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారని ప్రారంభ దశలో దీన్ని గుర్తిస్తే ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చు న్నారు. మంచి ఆహార అలవాట్లు, వ్యాయామము, ఉప్పు వాడకం తగ్గించడం,మానసిక ప్రశాంతత అలవర్చుకుంటే కిడ్నీలు పనితీరు బాగుంటుందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దయాలసిస్ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడం సుభపరిణామమన్నారు. ఈ సమావేశంలో నెఫ్రాలజిస్టులు అనిల్ కుమార్ పాత్రో, పి ఎస్ వంశీధర్, యూరాలజీ విభాగం వైద్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగుకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర పట్టభద్రుల మరియు స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ . మల్లికార్జున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్తో గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరో 4 రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు దాదాపు పూర్తి చేసామన్నారు. జిల్లాలో ఎటువంటి సమస్యలు లేవన్నారు. బ్యాలెట్ పేపర్లు పొందడం జరిగిందని, ఇందుకోసం రిసప్షన్ సెంటర్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 112 పోలింగ్ కేంద్రాలలో జరుగు ఎన్నికలకు 358 బ్యాలట్ బాక్సులను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు . ఓటర్ స్లిప్పుల పంపిణీ 84 శాతం పూర్తి అయినట్లు తెలిపారు . జిల్లాలో మొత్తం 840 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ నిర్వహిస్తున్నట్లు వివరించారు . జిల్లాకు అవసరమైన బ్యాలెట్ పేపర్లలో పాటు అదనపు బ్యాలెట్ బాక్స్ తో పాటు ఇతర మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ విధానంపై పి.ఓ,ఏ.పి.ఓ,మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ మరియు స్ట్రాంగ్ రూమ్ లకు పంపేందుకు రవాణా సదుపాయాలను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు.

ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్యాలెట్ బాక్సులు సీల్ చేసినవుడు, ఓపెన్ చేసే సమయాల్లో వీడియో తప్పనిసరిగా తీయించాలని సి.ఈ.ఓ కలెక్టర్లను కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి , ఎలక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఈనెల15,16,17 తేదీలలో అగ్రిగోల్డ్ బాధితులతో విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్షలు, సత్యాగ్రహ కార్యక్రమాల నిర్వహణకు అగ్రిగోల్డ్ బాధితులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసినదిగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ %ఓ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈవి నాయుడు కోరారు. గురువారం స్థానిక సివిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తుల విక్రయానికి సత్యరమే ప్రభుత్వం ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని ఆస్తులను విక్రయించి డిపాజిట్ దార్లకు డబ్బు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి మంగళవారం విజయవాడ దాసరి భవన్లో తీర్మానం చేసిందని కంపెనీ ఆస్తులను విక్రయించి బాధితులకు డబ్బు చెల్లించడానికి సిఎం జగన్మోహన్ రెడ్డికి వచ్చిన అర్జీలను ఏమిటో చెప్పాలని, సత్యరమే ఆస్తుల విక్రయానికి సమర్థ అధికారి నేతృత్వంలో ప్రత్యేక ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ వివాదాల పరిష్కారానికి రోజువారి విచారణ జరగనున్నట్లు పేర్కొన్నారని, ఇంకా ఎన్నాళ్లు సమస్యను సాగదీస్తారని, అగ్రిగోల్డ్ సమస్యను తేల్చుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా బాధితులందరూ సిద్ధం కావాలన్నారు. ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 15,16,17 తేదీలలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహారదీక్షలు, సత్యాగ్రహం చేయనున్న నేపథ్యంలో బాధితులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుండే రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారురు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, కార్యదర్శి సాలాపు అనంతరావు పాల్గొన్నారు.

ఆగుతున్న గుండెలు

కోవిడ్ ప్రభావిత సమస్యలపై విశ్లేషణ

ఇప్పుడు ఆగుతున్న గుండెలు పోస్ట్ కొవిడ్ వల్లనా లేక కొవిడ్ వేక్సీన్ వల్లనా, లేదంటే జీవన శైలి మారటం వల్లనా, లేదంటే చెడు వ్యసనాల వల్లనా, మందుల దుర్వినియోగం వల్లనా అంటే ఎవ్వరూ తేల్చి చెప్పలేని విషయం! కానీ రకరకాల సమస్యలకూ, భయాలకూ గురయ్యే ప్రజలను, వారి కుటుంబ సభ్యులందరినీ (అప్పుడే పుట్టిన పిల్లలనుంచీ వృద్ధుల వరకూ అందరినీ) అత్యంత చాకచక్యంగా, అన్ని సమస్యల నుంచీ కాపాడగలిగే ఏకైక ఆల్ రౌండర్ అద్భుత మెడిసిన్ అయితే మాత్రం "సకురు అప్పారావు గారి 1,2,3 హోమియో ఫార్ములా ఫామిలీ కిట్"! ఇది మాత్రమే ఇప్పటి పరిస్థితికి సరైన సమాధానం, పరిష్కారం చెప్పగలిగే మందు! ఇది కొవిడ్ లోని అన్ని వేరియంట్లకూ (భవిష్యత్తులో రాబోయే వాటితో సహా అన్నింటికీ) ప్రివెంటివ్ గాను, క్యూర్ గాను, పోస్ట్ కొవిడ్ లేదా వేక్సీన్ సైడ్ ఎఫెక్ట్స్ నివారిణి గానూ, అన్ని రకాల ఫ్లూ, వైరస్ జ్వరాలు, ప్రమాదకర జ్వరాల మందు గానూ, సాధారణ జలుబు, దగ్గు నుంచి ఆస్తమా మరియు ఊపిరితిత్తులు పాడౌతున్న అత్యవసర పరిస్థితి వరకూ నయం చేయగలుగుతుంది! ఉన్నట్టుండి అమాంతం కుప్పకూలిన వ్యక్తి ఎంత క్లిష్టమైన సమస్యలో ఉన్నా 90% మందిని కేవలం 5 నిముషాల నుంచి అర గంటలోనే సాధారణ స్థితికి తీసుకువచ్చి, ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కాపాడగలుగుతుంది! కేవలం అరగంటలో ఆక్సిజన్ అవసరం లేకుండా రోగిని కాపాడుకుంది! మైగ్రేన్ తలనొప్పికి, ఫిట్సుకు, తిరిగి తిరిగి మళ్ళీ తిరగబెట్టే జ్వరాలకు ఇది సంజీవనిలా పనిచేస్తుంది! కడుపునొప్పి, తలనొప్పి,గుండెనొప్పి,గ్యాస్ట్రైటిస్ లకు ఇది చాలా వరకూ సమాధానం చెబుతుంది! ఒక్క మాటలో చెప్పాలంటే మిమ్మల్ని మెడికల్ మాఫియా మాయాజాలం నుంచి అత్యంత సమర్థవంతంగా కాపాడుతుంది! ఇటువంటి సంజీవని ప్రతీ ఇంటిలో ఒక కిట్ ఉండి తీరాలి! ఇది వాడినా కూడా మీ సమస్య తగ్గకపోయినా, తిరగబెడుతూ ఉన్నా, ఇతర దీర్ఘకాలిక సమస్యలకు తగిన పరిష్కారం కావాలన్నా, తగిన సలహా సూచనలకు 9848025870 కు ఎప్పుడైనా కాల్ చేయవచ్చు! సమస్య వచ్చినప్పుడు ఎందుకు, ఏమిటి, ఎలా? అని జుత్తు పీక్కున, టెన్షనులకూ, హాస్పిటళ్ళకూ తిరుగుతూ డబ్బులు తగలేసుకునే బదులు, చక్కగా ఈ కిట్ కొనుక్కొని ఇంటిలోనే పెట్టుకుంటే ఎంత పెద్ద జబ్బు వలన వచ్చే అత్యవసర పరిస్థితి నుంచైనా అవలీలగా బయటపడొచ్చు! హాయిగా, తీయగా ఉండి, పిల్లలు సైతం చప్పరించడానికి ఇష్టపడే బిళ్ళలతో నూటికి 80% సమస్యల నుంచి అత్యంత సులభంగా బయటపడొచ్చు!

పంచాంగం
శుక్రవారం 10-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం
తిథి : బ. తదియ రా. 08.26
నక్షత్రం : చిత్త తె. 06.05
వర్జ్యం : ప. 01.14 ల 03.28

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

గుండె జబ్బులపై వైద్య విశ్లేషణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఇప్పటికే గుండె సమస్య ఉన్నవారిలో, వారి గుండె సమస్య గురించి తెలిసినా, తెలియకపోయినా SCA ఎక్కువగా సంభవిస్తుంది. SCAకి కారణమయ్యే గుండె సమస్యలు:

కరోనరీ హార్ట్ డిసీజ్, అంటే గుండెకు రక్తాన్ని తీసుకువచ్చే ధమనులు కొవ్వు నిల్వలతో మూసుకుపోతాయి.

గుండెపోటు హృదయ కండరాలు గట్టిపడటం, దీనిని "కార్డియోమయోపతి" అని పిలుస్తారు

గుండె యొక్క విద్యుత్ వ్యవస్థలో ఇతర సమస్యలు

గుండె వైఫల్యం, అంటే గుండె అవసరమైనంతగా పంప్ చేయనప్పుడు

SCAకి కారణమయ్యే ఇతర పరిస్థితులు మరియు సంఘటనలు:

కొన్ని ఊపిరితిత్తుల సమస్యలు

తీవ్రమైన గాయం, సిటిలో మునిగిపోవడం లేదా విద్యుదాఘాతానికి గురికావడం

కొకైన్, హెరాయిన్ లేదా మెథాంఫేటమిన్ ("మెత్") వంటి చట్టవిరుద్ధమైన డ్రగ్స్

ఎలక్ట్రోలైట్ సమస్యలు - ఎలక్ట్రోలైట్స్ అంటే శరీరంలోని పదార్థాలు (సోడియం లేదా పొటాషియం వంటివి) శరీర సాధారణంగా పని చేయడానికి అవసరం.

జలవనరుల సంరక్షణకు యువత ప్రాధాన్యత ఇవ్వాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జలవనరుల సంరక్షణకు యువత ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం (ఎన్వైకె) రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. "వర్షం నీటిని వడిసిపట్టండి' అంశంపై ఎన్వైకే నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు స్కైస్ మేన్ పవర్ సొల్యూషన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో మంగళవారం ఆయన సర్టిఫికేట్లు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నీటి కొరత నేపథ్యంలో వర్షం నీటిని ఒడిసి పట్టడానికి పీలు కల్పించే విధంగా భవన నిర్మాణ డిజైన్లు రూపొందిస్తూ ప్రభుత్వం నిబంధనలు చేసిందన్నారు. జల సంరక్షణ, వర్షం నీటి సంరక్షణ, శుద్ధి చేసిన వ్యర్థ జలాలను తిరిగి వినియోగించడం, వనరుల పునరుజ్జీవం, మొక్కలను నాటడం, అవగాహన కల్పించడానికి 2019లో జల సంరక్షణ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించిందని వెంకటరమణ చెప్పారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ చెక్ డ్యామ్‌లు,ఇంకుడు గుంటలు, ఇళ్ల మిద్దెలపై వర్షం నీటి సంరక్షణ సదుపాయాలను కల్పించడంతో పాటు చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి ఆక్రమణలు, పూడికలను తొలగించి ఎగువ ప్రాంతాల నుంచి నీరు పారేలా చేయడం, మెట్ట బావులకు మరమ్మతులు చేయడం, పనికిరాని, ఉపయోగించని బోరు బావులను ఉపయోగంలోకి తేవడం, జలవనరులను సంరక్షించడానికి ప్రజల సహకారంతో ఎన్వైకే నిరంతరం కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో స్కైస్ మేన్ పవర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లా రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానాన్ని డి.శంకర్ సాధించగా ద్వితీయ, తృతీయ బహుమతులను కె.తనూజ రాణి, జి.తేజశ్రీ పొందారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 10-03-2023

వేదాలలో స్త్రీ ప్రాముఖ్యత

వేదాలు స్త్రీలను తొక్కేశాయని, స్త్రీలకు స్వేచ్ఛనివ్వలేదని చాలా ఆరోపణలు చేస్తుంటారు. విద్యార్థుల పాఠశాల చదువుల్లో, ఐఏఎస్ అభ్యర్థులకు, ఇతర ఉద్యోగార్థులకు నిర్వహించే పరీక్షల్లో ఉండే చరిత్రలో కూడా ఇదే వాదన కనిపిస్తుంది. ఇక తమను తాము సంఘ సంస్కర్తలమనీ, అభ్యుదయవాదులమని చెప్పుకునే కొందరు కుహనా మేధావులు ఈ విషయంలో వైదిక సంస్కృతిపై దుమ్మెత్తిపోస్తుంటారు. అసలు వేదాలు స్త్రీల గురించి ఏమన్నాయో కొన్ని విషయాలు చూద్దాం.

స్త్రీలు వైర్యవంతులుగా ఉండాలి - యజుర్వేదం 10.03

స్త్రీలు మంచి కీర్తి గడించాలి - అథర్వణవేదం 14.1.20

స్త్రీలు పండితులవ్వాలి - అథర్వణవేదం 11.5.18 (స్త్రీలు కూడా విద్యాబోధన చేయాలని చెప్తారు)

స్త్రీ అందరిని జ్ఞానవంతుల్ని చేయాలి - అథర్వణవేదం 14.2.74

స్త్రీ ఎప్పుడూ సంపదలో సుఖంగా ఉండాలి - అథర్వణవేదం 7.47.2

స్త్రీలు ఎప్పుడూ జ్ఞానవంతులై, తెలివిగలవారై ఉండాలి - అథర్వణవేదం 7.47.1

పరిపాలన విషయంలో స్త్రీలు పరిపాలనకు సంబంధించిన సభలు, సమావేశాల్లో స్త్రీలు కూడా పాల్గొనాలి - అథర్వణవేదం 7.38.4

దేశపరిపాలన, సామాజిక సంస్కరణలు, ప్రభుత్వ కార్యకలాపాలను స్త్రీలు ముందుండి నడిపించాలి- ఋగ్వేదం 10.85.46

ఈ రోజుక్కూడా ప్రపంచంలో స్త్రీలు పైకి రాకుండా ఆణిచివేస్తున్నారు. కానీ వేదం ఎంతో స్పష్టంగా స్త్రీల నాయకత్వం గురించి వివరించింది

ఆస్తిహక్కు: పితార్జితం (తండ్రి కూడబెట్టిన ఆస్తి) లో కుమారుడితో కుమార్తెకు కూడా సమానమైన హక్కు ఉంది- ఋగ్వేదం 3.31.1

కుటుంబం: సమాజానికి, కుటుంబానికి స్త్రీ రక్షకురాలిగా వ్యవహరించాలి- అథర్వణవేదం 14.1.20

స్త్రీ సంపదను, ఆహారాన్ని అందించాలి. త్రేయస్సును కలిగించేదై ఉండాలి- అథర్వణవేదం 10.1.11

(స్త్రీకి సంపదన ఉన్నప్పుడే ఆమె కుటుంబానికి సంపదను చేకూర్చగలుగుతుంది)

నీ భర్తకు సంపాదించే మార్గాలు నేర్పించు- అథర్వణవేదం 7.46.3

ఉద్యోగాల్లో స్త్రీలు కూడా రథాలను నడపాలి- అథర్వణవేదం 9.9.2

స్త్రీలు యుద్ధంలో పాల్గొనాలి-యజుర్వేదం 16.44 (ఈ విషయంలో దుర్గాదేవియే స్త్రీలకు ఆదర్శం.

స్త్రీలు బయటకు రాకూడదని వైదిక ధర్మం చెప్పిందంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కానీ వేదం స్త్రీలను యుద్ధంలో కూడా పాల్గొనవలసిందిగా చెప్పింది. కైకేయి దీనికి ఉదాహరణ కదా!

(శ్రీ రామాయణంలో కైకేయి అడిగిన వరం వల్లనే రాముడు వనవాసానికి వెళతాడు. దశరథుడితో కలిసి శత్రువులపై యుద్ధం చేసిన సమయంలో, ఆమె పరాక్రమం చూసి ఆమెను వరం కోరుకోమనగా, సమయం వచ్చినపుడు అడుగుతానంటుంది. ఇతిహాసంలో అదే పెద్ద ఉదాహరణ).

కమాండర్ తరహాలో స్త్రీ సభలను ఉద్దేశించి ప్రసంగించాలి- ఋగ్వేదం 10.85.26

విద్యా విషయాల్లో ఓ స్త్రీలారా! పురుషులతో సమానంగానే మీకు ఈ మంత్రాలు ఇవ్వబడ్డాయి. మీ భావాల్లో సామరస్యం ఉండుగాక! మీరు ఎటువంటి వివక్ష చూపక, అందరికి జ్ఞానాన్ని పంచుదురుగాక! మీ మనసు, చైతన్యం సమన్వయంతో పనిచేయాలి. నేను (ఋషి) పురుషులతో సమానంగా మీకు ఈ మంత్రాలను ఇవ్వడమేగాక, వీటిని అర్థం చేసుకునే శక్తిని మీకు ప్రసాదిస్తున్నాను- ఋగ్వేదం 10-191-3

వేదాల్లోనే మైత్రేయి, గార్గి, లోపాముద్ర వంటి దాదాపు 30 పైగా మంత్రద్రష్టలైన స్త్రీ ఋషుల గురించి చెప్ప బడింది.

వివాహం -విద్యాజ్ఞానం: ఓ వధువా! (వధువు అంటే పెళ్ళికూతురు) వైదికజ్ఞానం నీకు అన్ని దిశల నుండి కలగాలి. వేదాల్లో ఉన్న జ్ఞానం పొందిన తరువాతనే నీవు జీవితానికి సంబంధించిన విషయాల మీద నిర్ణయం తీసుకో. నీవు మంచి కీర్తి గడించి, నీకు భర్తకు శుభాలను కలుగచేసేదానివిగా ఉండు. నీ ఆత్మవారింట్లో గౌరవప్రదమైన జీవితం గడుపు, నీ జ్ఞానంతో వారి ఇంటిని పృష్టిపరుచు - అథర్వణవేదం 14-1-64 (ముందు విద్యను పొందండి, ఆ తర్వాతే వివాహం చేసుకోండని స్త్రీలకు ఈ మంత్రంలో భగవంతుడు నిర్దేశించాడు).

వేద మంత్రాలను దర్శించిన మహిళా మంత్ర ద్రష్ట లు వీరిని ఆ కాలంలో ఋషులు అని పిలిచేవారు

గార్గి, రోమష, ఘోష, విశ్వవార, ఆత్రేయి, లోపాముద్ర, వసుత్రపత్ని, ఇంద్రాణి, అపాల, శ్రద్ధ, వైశ్వతి, యామి, పౌలమి, సూర్య, శ్వాస్తి, శిఖండిని, ఊర్వశి, సచి, దేవరాణి, ఇంద్రమాత, గోద, జుహు, మైత్రేయి.

వీళ్ళంతా వేదాలలో ఉదాహరించిన స్త్రీ మూర్తులు. వేదాలను స్త్రీలు పఠించరాదు, శూద్రులు నేర్చుకోరాదు అని మనుస్మృతి లో చెప్పారని చేస్తున్న వితండ వాదాన్ని తప్పని నిరూపించేలా ఆధారాలతో సహా ఇస్తున్నాం. వేదాలను నేర్చుకొని వేదాలలోని పలు మంత్ర సూక్తాలు దర్శించి, వ్యాఖ్యానించిన మేధావులుకలైన మహిళలు వీరంతా మహిళాయోగులు, స్త్రీఋషులు, యోగినీలు, స్త్రీ ఋషులనే మాటలను మనం వినివుంటాం.కాని అలాపిలవటం సరికాదు వీరిని ఋషికలు లేదా బ్రహ్మవాదినులని పిలవాలి.

ఋగ్వేదంలో 23 మంది ఋషికలు సూక్తాలు దర్శించారు. అపాల దర్శించిన సూక్తానికి ఆమె పేరు మీదనే అపాలసూక్తమని పిలుస్తారు. విశ్వవార ఐదవ మండలంలోని 28 వ సూక్తాన్ని లోపాముద్ర 19వ సూక్తాన్ని దర్శించారు. ఋగ్వేదంలో 125 సూక్తాన్ని జుహు దర్శించింది.

గార్గి శుక్ల యజుర్వేద దర్శన ద్రష్ట యజ్ఞవల్క్యునితో వేదాంత చర్చ చేసింది...! బ్రహ్మ వుక్తి

పరిపాలన విషయంలో స్త్రీలు:- పరిపాలనకు సంబంధించిన సభలు, సమావేశాల్లో స్త్రీలు కూడా పాల్గొనాలి - అథర్వణవేదం 7.38.4

దేశపరిపాలన, సామాజిక సంస్కరణలు, ప్రభుత్వ కార్యకలాపాలను స్త్రీలు ముందుండి నడిపించాలి- ఋగ్వేదం 10.85.46

ఈ రోజుక్కూడా ప్రపంచంలో స్త్రీలు పైకి రాకుండా ఆణిచివేస్తున్నారు.

కానీ వేదం ఎంతో స్పష్టంగా స్త్రీల నాయకత్వం గురించి వివరించింది.

కుటుంబం:- సమాజానికి, కుటుంబానికి స్త్రీ రక్షకురాలిగా వ్యవహరించాలి- అథర్వణవేదం 14.1.20

నూకాంబిక జాతరకు విస్తృత ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవములు ఈనెల 20న ప్రారంభం అవుతున్న సందర్భంగా ఆలయ ఆవరణలో జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమావేశం గురువారం జరిగింది. కాలేజ ఈ ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి నెలరోజులపాటు అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 19న అమ్మవారి నెల పండుగ నిర్వహించబడుతుందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్నజిల్లా ఖో ఖో అధ్యక్షులు దాడి జైపీర్ . దేవాదిశాఖ డివ్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, డి.ఎస్.పి మళ్ల మహేష్, జిల్లా దేవదాయ శాఖ సహాయ కమిషనర్, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్. జీవీఎంసీ ఈ ఈ చిరంజీవి, ఏఈ సుమిత్ర, ఎస్టీఆర్ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రవణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, అధికారులు నెల రోజులు పాటు జరుగు జాతర మహోత్సవాలు సందర్భంగా ఆయా శాఖలు నిర్వహించాల్సిన బాధ్యతలపై సమావేశంలో చర్చించారు. జీవీఎంసీ సానిటరీ విభాగం ఆలయ ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం దుష్టి పెట్టాలని, ఆలయానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని,అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జైపీర్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఈ ఈ చిరంజీవి స్పందిస్తూ కమిషనర్ తో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు . జాతర నెల రోజులు ఆలయం వద్ద ఆలయం వెలుపల ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని అనకాపల్లి ఇన్స్పెక్టర్ మల్ల మహేష్ తెలిపారు. నిత్యం ఆలయం వద్ద బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా ఆదివారం భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అగ్నిమాపక సిబ్బంది కూడా తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు మంచి నీరు సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికే చలువ పెందుర్లు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని క్యూలైన్ కూడా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఆలయ వెలుపల రోడ్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు.ఎస్టీఆర్ వైద్యాలయం వైద్యులు ఆలయ వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

వైసిపి మంత్రుల మాయమాటలకు మరొకసారి మోసపోవద్దు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లిలో మార్గదర్శి చిట్ ఫండ్ ఉద్యోగులతో మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులను నట్టేట ముంచేసి ఇప్పుడు సవతి తల్లి ప్రేమ చూపించడం చాలా దుర్మార్గమని, ఉద్యోగులు నిరుద్యోగ యువకులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరని ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేపాడ చిరంజీవిరావును గెలిపించి తీరుతామని జగదీష్ అన్నారు. ఎన్నికలు వస్తేనే ప్రజలు కార్మికులు ఉద్యోగులు జ్ఞాపకం వస్తారు మంత్రులందరూ అనేక రకాలుగా హడావిడి చేసుకొని ఉద్యోగ ఓట్లను ప్రయత్నం చేస్తున్నారని మాయమాటలు చెప్పి నంగనాచి మాట్లాడి ఏదో రూపంలో ఓట్లను కాజ చేయడానికి చూస్తున్నారని జగదీష్ ఆవేదన వ్యక్తం పరిచారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను ముంచేశారు వారిని రెగ్యులర్ చేయలేదు రాష్ట్రంలో రెండు లక్షల కుటుంబాలు ఉన్న సిపిఎస్ ఉద్యోగులను గందరగోల పరిస్థితులకు తీసుకొచ్చారు. వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానన్న మాట గాలికి పదిలేసి ఇప్పుడు జిపిఎస్ అని ఓ పి ఎస్ అని అధికారులు కమిటీ అని కాలయాపన చేసుకుంటూ.పోతున్నాడు. ఇది చాలా దుర్మార్గం ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి లక్షన్నర ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పి నంగనాచి మాట్లాడి యువకుల ఓట్లన్నీ కాజ చేసాడు ఈవేళ నాలుగు సంవత్సరాలు అయినా ఒక్క డీఎస్సీ ప్రకటించిన పాపానికి పోలేదు. సమస్యల మీద అవగాహన ఉన్న ప్రతిభావంతులు విజ్ఞానవంతులు మేధావి శాసనమండలి వేపాడ చిరంజీవి రావు గారిని మీ తాలూకా సహకారంతో గెలిపించి సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా విభ్రాంత ఉపాధ్యాయుల నాయకుడు కాంద్రేగుల సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్టి రామకృష్ణ జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతో నే రాష్ట్రము దేశము ఉజ్వల భవిష్యత్తు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు మల్లికార్జున ఖర్గే అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజులు ఆదేశాల మేరకు ఆనాడు మాజీ ప్రధాన మంత్రులు గౌరవనీయులు జవహర్లాల్ నెహ్రూ శ్రీమతి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ దేశ ప్రజల కోసం జాతీయ బ్యాంకులు విమానాశ్రయాలు .ఎల్.ఐ.సి రైల్వే. హెచ్పీసీఎల్ బిపిసిఎల్. వివిధ సంస్థలను విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రవేశపెట్టింది ఈనాడుకేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయ బ్యాంకులు ఎల్ఐసి రైల్వే విశాఖ ఉక్కు, పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్నందుకు బడాబాబులు కుబేరులకు అధాని అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడానికి వ్యతిరేకిస్తూ ఈరోజు డుంబ్రిగూడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద బిజెపి పార్టీ వైసిపి పార్టీ ద్వందవైఖరి. తిప్పి కొట్టాలని జాతీయ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణకు. వ్యతిరేకిస్తూ అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచి పెంట శాంతకుమారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం ద్వారా జాతియ పరిశ్రమలను బ్యాంకులను తక్కణమే ప్రైవేట్ కరణ విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేయడమైనది రాబోయే 2024లో కాంగ్రెస్ పార్టీ యువ నేత శ్రీ రాహుల్ గాంధీ గారు ప్రధాన మంత్రి అయితే దేశ సంపద జాతీయ బ్యాంకులు ప్రైవేటు కరణ చేయకుండా ఆపగలిగేశక్తి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందిదేశ రక్షణ దేశ సంపద ప్రజల రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే. దేశ రాష్ట్ర ఉజ్జల భవిష్యత్తు అని.ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్ర పోతురాజు, మండల అధ్యక్షుడు గొల్లూరి దయానిది, ప్రధాన కార్యదర్శి తేడాబారికి.బిమరావు, ఉపాధ్యక్షుడు బాక సులోచన, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిల్లో జగనాదం , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయి మోహన్ రావు, శెట్టి భగత్ రాం ,లంకేతిటి నాయుడు, పూజారి దామోదర్, గొల్లూరి సుందరావునాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాకవరం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలంలో గల చిన్న మాకవరం అంగన్వాడి కేంద్రంను అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఎంపీపీ అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసే సమయానికి టీచర్ కానీ పిల్లల కానీ లేరు టీచర్ వచ్చేవరకు 30 నిమిషాలు నిరీక్షించి టీచర్ వచ్చిన తర్వాత రికార్డులను పరిశీలించారు. రికార్డులన్నీ హెచ్చుతగ్గులను ఉండడం చూసి హాజరు పట్టిక లో కూడా సరైన హాజరు లేపోవడం అంగన్వాడి టీచర్ సమయపాలన లేదని పిల్లలకి ఇచ్చే పోషకాహారంలో చాలా హెచ్చుతగ్గులు ఉండడం చూసి అసంతృప్తి వెల్లడించారు అంగన్వాడి టీచర్ పై అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని చెప్పడం. జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యనారాయణ గోవింద్, కృష్ణ ,కరణం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన పోలీస్ అధికారులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు(T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా & ఆర్డర్ మరియు క్రైమ్ టీమ్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 277 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 52 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన తగగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలు మరియు షాపులను తనిఖీ చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి , ఒక కేసు నమోదు చేసి, ఒకరిని అరెస్టు చేసి 1.44 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 129 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 35 కేసులు నమోదు చేయబడ్డాయి. ఆటో నైలేషన్ కేసులు 93 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1708 కేసులు నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 50 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నం సిటీ పోలీస్ వారు RK బీచ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి YMCA జంక్షన్ వరకు ఉమెన్ ఇన్ ఫోర్సస్ ఫర్ రోడ్ సేఫ్టీలి అను నినాదంతో ప్రజలకు హెల్మెట్ ధారణ అవశ్యకత మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహనా కలిగిస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు.

జాతీయ విపత్తుల వేదికకు హాజరు

10న ఢిల్లీకి నగర మేయర్ పయనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నేషనల్ ప్లాట్ ఫారం డిజాస్టర్ రిస్క్ రెడ్యూస్ (ఎన్డీఆర్ఆర్) అర్బన్ లోకల్ బాడీస్ తరపున సభ్యురాలిగా ఆమెను ఏపీ ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ నెల 10, 11వ తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ఆ విభాగం జాతీయ విపత్తుల మూడో సెషన్లో మేయర్ పాల్గొంటారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎన్డీఆర్ఆర్ వేదికకు శుక్రవారం ఢిల్లీ బయలుదేరనున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అంగన్ వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు.

గురువారం పార్వతీపురం ప్రాజెక్టు పరిధిలోని 18వ వార్డు, 19 వ వార్డు సమీకృత అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రములో బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు అందించుటకు వండిన ఆహారపదార్థములను తనిఖీ చేసారు. అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రమునకు హాజరైన స్త్రీ-స్కూలు పిల్లలకు నేర్పుతున్న ఆటలు, పాటలు పాడించినారు. అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు తనిఖీ చేసారు. పిల్లలకు పరిశుద్ధమైన, పౌకాహారమును అందించుటతో పాటు వారికి ఇమునైజేషన్, నెలవారిగా ఆరోగ్య తనిఖీలు చేస్తూ, అవసరమైన మందులు సరఫరా చేయవలసినడిగా అదేశించారు. బరువుతక్కువ గల, పౌష్టికాహారలోపానికి గురైన పిల్లలు మరియు రక్తహీనత, ప్రమాద స్థితికి గురికాగల తల్లుల యొక్క పోషణ మరియు ఆరోగ్య విషయమై ఎక్కువ జాగ్రతలు తీసుకోవలసినదిగా తెలియచేసారు. అంగన్వాడీ కేంద్రముల బోర్డు లను పెద్దగా అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. అధికారులు పాల్గొన్నారు.

ఇన్ ఫ్లూయెంజా వైరల్ వారిలోనే అత్యధికం



కోవిడ్ మహమ్మారి నుంచి గట్టెక్కిన మనదేశాన్ని ఇప్పుడు ఇన్ ఫ్లూయెంజా కేసులు భయపెడుతున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ కేసులు ఎక్కువ అయ్యాయి. ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు తెలంగాణలో 205 కేసులు నమోదు కావడం గమనార్హం. ఇంకా అనధికారికంగా చాలా కేసులు ఉంటాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో అంతకంతకు పెరుగుతున్న ఇన్ ఫ్లూయెంజా కేసుల విషయంలో తెలంగాణ అప్రమత్తమైంది.

ఇప్పటికే ఇన్ ఫ్లూయెంజా కేసుల నిర్ధారణ కోసం గాంధీ ఆసుపత్రిలో పరీక్షలు చేస్తున్నారు. ఇన్ ఫ్లూయెంజా బారిన పడకుండా ఉండాలంటే మాస్కులు ధరించాలని చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని బహిరంగంగా తుమ్మడం దగ్గడం వంటివి చేయకూడదని ఎవరైనా చేస్తున్నా వారికి దూరంగా ఉండాలని సలుగురితో కలిసి ఆహారాన్ని తీసుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఇన్ ఫ్లూయెంజాకు ప్రాణాలను తీయగల సామర్థ్యం లేనప్పటికీ దీర్ఘకాలం శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పెట్టే సామర్థ్యం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు అవసరమని సూచిస్తున్నారు.

కాగా తెలంగాణలో రెండు నెలల వ్యవధిలోనే 205కు పైగా కేసులు నమోదు కావడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కేసులు పెరిగితే కట్టడికి అనుసరించాల్సిన వ్యూహంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

ఇప్పటికే తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు వైద్యశాఖ అధికారులతో ఈ మేరకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇన్ ఫ్లూయెంజా వైరస్ వ్యాప్తి తెలంగాణలో ఎలా ఉంది అన్నదానిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఏ వయసు వారిలో ఇన్ ఫ్లూయెంజా వైరస్ విజృంభిస్తోంది? నియంత్రణ ఇలా? అనే వివరాలపై హరీష్ రావు అధికారులను ప్రశ్నించారు.

ఇన్ ఫ్లూయెంజా కూడా కోవిడ్ తరహాలో వ్యాపించే వ్యాధి అని అంచనాలు ఉన్న నేపథ్యంలో అన్ని ఆసుపత్రులలో మౌలిక వసతులు ఉన్నాయా? ఇంకా ఏమైనా ఆక్సిజన్ సిలిండర్లు అవసరమా వంటి అంశాలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో హరీష్ రావు అధికారులకు కార్యాచరణ నిర్దేశించారు.

ముఖ్యంగా ఇన్ ఫ్లూయెంజా వైరస్ పిల్లలకు ఎక్కువగా వస్తోంది. అలాగే వారిలో శ్వాసకోశ వ్యాధులకు నిమోనియా బ్రాంకైటిస్ తదితరాలకు కారణమయ్యే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆక్సిజన్ సిలిండర్లు ఆక్సిజన్ సొకర్యం ఉన్న బెడ్లు సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అలాగే నిలోఫర్ ఆస్పత్రిలో చిన్న పిల్లల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయాలని సూచించింది. ఇన్ ఫ్లూయెంజా కేసుల గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

ఎవరికైనా జ్వరం జలుబు తలనొప్పి దగ్గు ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లి వైద్యం పొందాలని హరీష్ రావు సూచించారు. డాక్టర్ల సూచనలు సలహాలు లేకుండా ఎటువంటి పెయిన్ కిల్లర్స్ యాంటీ బయోటిక్స్ వాడొద్దన్నారు

కాగా డిసెంబరులో ఈ కేసులు గరిష్ఠంగా ఉండగా.. జనవరి ఫిబ్రవరి నెలల్లో తగ్గుముఖం పట్టాయని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. సాధారణ శ్వాస సంబంధిత సమస్యలు అత్యధికంగా డిసెంబరులో 14196 కేసులు రాగా జనవరిలో 13441 ఫిబ్రవరిలో 11624 కేసులు వచ్చినట్లు గుర్తించారు. మార్చిలో ఇప్పటివరకూ సుమారు రెండు వేల కేసులు నమోదైనట్లు వెల్లడించింది.

ఇక తీవ్రమైన శ్వాస సంబంధిత సమస్యలతో కూడిన ఇన్ ఫ్లూయెంజా పాజిటివ్ (స్వైన్ ఫ్లూ) కేసులు డిసెంబరులో అత్యధికంగా 234 నమోదు కాగా.. జనవరిలో 82 ఫిబ్రవరిలో 82 వచ్చాయని వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. మొత్తంగా జనవరి నుంచి మార్చి 7 వరకు 205 నమోదయ్యాయి. బాధితుల్లో అత్యధికంగా 20-29 ఏళ్ల మధ్య వారు 12.68% 30-39 ఏళ్ల వారు 7.8% 50-59 ఏళ్ల వారు 6.83% ఉన్నట్లు గుర్తించారు.

ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో నిబంధనలు పక్కాగా అమలుచేయాలని, ఓటింగు విధానంపై ఓటర్లకు ముందుగానే అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ పోలింగు అధికారులను ఆదేశించారు. గురువారం పోలింగు అధికారులు, సహాయ పోలింగు అధికారులకు కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికలను నిబంధనలను పక్కాగా అనుసరించి, వివాదాలకు తావులేకుండా నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు నిర్వహణను సంపూర్ణంగా తెలుసుకోవాలని, ముందుగానే దానిపై అబ్యాసన చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో అనుమానాలుంటే ముందుగానే అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పోలింగు కేంద్రానికి ముందురోజే చేరుకోవాలని, పోలింగు కేంద్రంపద్దనే అధికారులు ఏర్పాటుచేసిన వసతిలోనే బసచేయాలని, వారికి వసతి ఏర్పాట్లు తహశీల్దారు చేస్తారని, స్థానికులనుండి ఎటువంటి వసతి,ఆతిథ్యం స్వీకరించకూడదని తెలిపారు. ముందురోజే పోలింగు ఏర్పాట్లు చేసుకోవాలని, ఉదయం 6.30 గంటలకల్లా పోలింగుకు సిద్ధం కావాలని, 8.00 గంటలకు పోలింగు ప్రారంభించి, సాయంత్రం 4.00 గంటలకు ముగించాలన్నారు. ముందుగా పోలింగు ఏజెంట్లు హాజరుకావాలని తెలిపారు. పోలింగు ఏజెంట్లకు అభ్యర్థి యిచ్చిన లెటరు, వారి గుర్తింపు సరిచూసుకోవాలని, పోలింగు కేంద్రంలో ఏజెంట్లు వారికి కేటాయించిన స్థానంలోనే ఉండాలని, అటుయిటు తిరగకూడదన్నారు. పోలింగు బూత్ లోనికి అనుమతి లేకుండా యితర సిబ్బంది, పోలీసు అధికారులు ప్రవేశించకూడదని తెలిపారు. ఓటర్లు ఎన్నికల కమిషన్ తెలియజేసిన ఏదేని గుర్తింపు కార్డు తీసురావాలని, గుర్తింపు కార్డులేని వారిని ఓటువేయుటకు అనుమతించడం జరగదని తెలిపారు. పట్టబద్రుల శాసనమండలి ఓటింగు విధానం సాదారణ ఎన్నికలకు భిన్నంగా ఉంటుందని, ఓటు వేసేందుకు సాధారణం కంటే ఎక్కువ సమయం పడుతుందని, కావున దీనిపై ఓటర్లకు ముందుగానే అవగాహన కల్పిస్తే, ఓటరుకు ఓటింగు సమయం ఆదా అవుతుందని తెలిపారు. పోలింగు కేంద్రంలోనికి సెల్ ఫోన్లు, నిషేదిత వస్తువులు తీసుకుంటూ చూడాలన్నారు. ఓటర్లు పోలింగు సిబ్బంది అందజేసిన పెన్నుతోనే ఓటు వేయాలని, స్వంత పెన్నులు, స్కెచ్ లు వినియోగించరాదన్నారు. దృష్టిలోపం గల ఓటరు ఎవరైనా సహాయకులతో వస్తే, వారినుండి డిక్లరేషను తీసుకొని అనుతించాలని తెలిపారు. పోలింగు ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం పూర్తిచేయాలని, ఎక్కడా మొహమాటానికి తావులేకుండా పనిచేయాలని తెలిపారు.

జిల్లారెవిన్యూ అధికారి జె. వెంకటరావు పోలింగు అధికారులకు పోలింగు ప్రక్రియపై శిక్షణ యిచ్చారు. బ్యాలెట్ బాక్సు వినియోగం, బ్యాలెట్ పేపరు మడతపెట్టే విధానం, పోలింగు ప్రక్రియపై అధికారుల సందేహాలను నివృత్తి చేసారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పోలింగు అధికారులు, సహాయ పోలింగు అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ఓడిపోవడం ఖాయం : రఘురామ

అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి(పై నర్సాపురం వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు (సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఓడిపోవడం ఖాయమని రఘురామ జోస్యం చెప్పారు. వైసీపీ ఓడిపోవడానికి సరిపడంత ఓటింగ్ శాతం తగ్గిందని చెప్పారు. జగన్ ప్రభుత్వంపైన వ్యతిరేకత ఉన్నప్పటి కానీ తగ్గవలసినంత ఓటింగ్ శాతం తగ్గలేదని రఘురామ తెలిపారు. ప్రజల్లో కనిపిస్తున్నంత వ్యతిరేకత నర్సేల్లో కనిపించడం లేదని ఆయన అన్నారు. అవధిలగా అబద్ధాలు ఆడుతున్న జగన్‌మోహన్ రెడ్డికి అడొక పెద్ద బలమని చెప్పారు. జగన్ చెప్పిన అబద్ధాలను కొన్ని బ్లూ చానల్స్ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. 'ఎన్నికలకు ముందు... మీకు కూలివాడిలాగా పనిచేస్తా, ఒక్క అవకాశం ఇవ్వండి' అని బతిమాలిన వ్యక్తులు, ఇప్పుడు రాచరికాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారని నరసాపురం వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు విమర్శించారు. ఏప్రిల్ నుంచి విశాఖ రాజధాని గా సీఎం జగన్ పరిపాలిస్తారని సుబ్బారెడ్డి చెబుతున్నారని, ఎవరికి వారే రాజులమని అనుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖలో రుషికొండ నిర్మాణాలపై హైకోర్టు ఆంక్షలు ఉన్నప్పటికీ, భవనాల పనులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ రుషికొండపై కన్నేశారని, ఆయన కన్ను పడితే కొండలైనా కరిగిపోవాల్సిందేనన్నారు. రుషికొండపై 20వేల చదరపు మీటర్ల లోపు, దాదాపుగా 19వేల పైచిలుకు చదరపు మీటర్ల విస్తీర్ణంలో భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇదే విషయాన్ని తాను ఎన్జీటీ దృష్టికి తీసుకువెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందన్నారు. రుషికొండ ప్రకృతి విధ్వంసాన్ని పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటివరకు నివేదిక అందజేయలేదని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కోర్టును మోసగిస్తూనే నిర్మాణాలను కొనసాగిస్తోందన్నారు. హైకోర్టులో కేసు పెండింగ్ ఉండగానే, రుషికొండపై అదనపు స్థలంలో భవన నిర్మాణాలకు మునిసిపల్ శాఖ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని రఘురామరాజు ప్రశ్నించారు.పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టనున్న ముఖ్యమంత్రి జగన్ పల్లెల్లో నిద్రించకుండా, విశాఖపట్నానికే వచ్చి పడుకుంటారట అని రఘురామ ఎద్దేవా చేశారు. పల్లె నిద్రలో భాగంగా ముఖ్యమంత్రి ఏ పల్లెకు వెళ్లినా అక్కడ వ్యక్తులన్నింటినీ సరికిపోనే ప్రమాదం ఉందని చెప్పారు. తెనాలి సభలో జగన్‌కు వేసిన నెమలి పించాల దండ కోసం 20 నుంచి 25 నెమళ్ల ఈకలు పీకే ఉంటారన్నారు. జాతీయ పక్షి అయిన నెమలిని హింసించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద నేరమని, దీనిపై సుమోటోగా కేసు నమోదు చేయాలని రఘురామ డిమాండ్ చేశారు.

విస్తరిస్తున్న ఫ్లూ - ఐఎంఏ

విజయనగరం : దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఫ్లూకేసులు నమోదవుతున్నాయి. తాజా కేసులకు చాలా వరకు ఇన్‌ఫ్లుయెంజా-ఏ ఉపరకం "హెచ్3ఎన్2' వైరస్ కారణమని గుర్తించినట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) తెలిపింది. ఇతర ఉపరకాలతో పోలిస్తే ఈ వైరస్ ప్రభావం ఎక్కువని, దీంతో ఆస్పత్రుల్లో చేరికలు పెరుగుతున్నాయని పేర్కొంది. రెండు, మూడు నెలలుగా హెచ్3ఎన్2 దేశమంతటా విస్తృతంగా వ్యాప్తిలో ఉందని ఐసీఎంఆర్‌కు చెందిన నిపుణులు చెబుతున్నారు. సాధారణ జ్వరంతో పాటు నిరంతరం దగ్గు రావడం, కొందరిలో శ్వాస కోశ సమస్యలు ముఖ్య లక్షణాలుగా పేర్కొంటున్నారు . "వైరల్ జ్వరాలు ఎక్కువ శాతం పిల్లల ద్వారా కుటుంబంలోని అందరికీ ఈ లక్షణాలు వ్యాప్తి చెందుతున్నాయని వైద్య నిపుణులు తెలియచేస్తున్నారు. దేశవ్యాప్తంగా దగ్గు, జలుబు, విశారం వంటి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సూచించింది. రోగులకు ఉన్న లక్షణాల ఆధారంగా చికిత్సను సూచించాలని వైద్యులను కోరింది. ఈ ఇన్ఫెక్షన్ సాధారణంగా ఐదు నుంచి ఏడు రోజుల్లోపే తగ్గిపోతుందని, సీజనల్ జ్వరాలు మూడు రోజుల్లోనే తగ్గితే.. దగ్గు మాత్రం మూడు వారాల వరకూ కొనసాగుతుందని పేర్కొంది. వైరస్ బారిన పడకుండా పాటించాల్సిన జాగ్రత్తల జాబితాను ఐఎంసీఆర్ విడుదల చేసింది. ఈ ఫ్లూ బారిన పడిన రోగులు పూర్తి విశ్రాంతి తీసుకోవలేనని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, డా. ఎస్. వి. రమణకుమారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

చేయాల్సిన పనులు : తుమ్మినవుడు, దగ్గినవుడు ముఖానికి చేతి రుమాలు అడ్డు పెట్టుకొనవలేను. చేతులను క్రమం తప్పకుండా సబ్బుతో కడగాలి. లక్షణాలు ఉన్నవారు మాస్కులు ధరించాలి.కళ్లను, ముక్కును అదేపనిగా తాకడం మానుకొండి. పిల్లైనంత ఎక్కువగా ద్రవ పదార్థాలను తాగండి. జ్వరం, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే పారాసెట్‌మాల్ తీసుకోండి.ఈ ఫ్లూ బారిన పడిన రోగులు పూర్తి విశ్రాంతి తీసుకోవలెను.

చేయకూడని పనులు : షేక్‌హ్యాండ్‌లు, ఆలింగనాలు వద్దు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయొద్దు. స్వీయ వైద్యం తగదు. వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే మందులు వాడాలి. ఇతరులకు దగ్గరగా కూర్చొని ఆహారం తినకండి.

ప్రకృతి వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధ్యమని, రైతులు ప్రకృతి సాగువిస్తీర్ణంను పెంచాలని సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. గురువారం పెడబొందపల్లి గ్రామంలో ఏపీ సిఎన్ఎఫ్ ద్వారా రైతులు సాగుచేస్తున్న పంటలను ఆయన సందర్శించారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ సాగువిస్తీర్ణం పెంపు, ఉత్పత్తులకు మార్కెటింగ్, రబీలో పంటల సాగు తదితర అంశాల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగుపై పలుసూచనలు చేశారు. రైతులతో మాట్లాడి ప్రకృతి వ్యవసాయ సాగును, కలిగేలాభాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయసాగులోవాడే ద్రవజీవామృతం, బీజామృతం, విత్తన గుళికలు తయారీని పరిశీలించారు. తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి వస్తుందని రైతులు తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేస్తున్న కూరగాయల పంటలను ఆయన పరిశీలించారు. రైతులకు ఖరీఫ్ సీజనుకు ముందు పొలాల్లో పచ్చిరొట్ట విరువుల విత్తనాలు జల్లడం వల్ల పెరిగే భూసారం గూర్చి అవగాహణ పెంచాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు కోడ్ ముగిసిన తరువాత పార్వతీపురం, కురుపాం, సాలూరు రైతుబజారులలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న కూరగాయలు విక్రయించే ఏర్పాట్లు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అదనపు డిపిఎం ధనంజయరావు, జిల్లా మార్కెటింగ్ అసోసియేట్ మంచిని మానస, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్, నరసింహా సిబ్బంది అప్పలనాయుడు, శ్రీరాములు, స్వామినాయుడు, రమణమ్మ, రైతులు యాండ్రాపు చినరామినాయుడు,అనురాధ, తవుడు, కమలతదితరులు పాల్గొన్నారు.

సీతం రాజు సుధాకర్ ని గెలిపించండి : గాలాగాని శ్రీనివాస్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సీఎన్నికల ప్రచారం లో భాగంగా జీవీఎంసీ 11వ వార్డు ముస్తాఫ కాలనీ,అప్పర్ కాలనీ ప్రాంతలలో ఎన్నికల ప్రచారం వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల వద్దకు వెళ్ళి వైఎస్సార్సీపీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైకాపా ఎంఎల్ సి అభ్యర్థి సుధాకర్ విజయం కోసం ఎంపీపీ సూరిబాబు. విస్తృత ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండల పరిధిలోని గల మాకవరం, మామిడిపాలెం,పినినకాడ, బి ఆర్ టి కాలనీ, సత్యనారయణపురం, సంచర్ పురం,వేటజంగంపాలెం, సుందరయ్యపేట,అచ్చియ్యపేట, కుంచాంగి,రొంగలివానిపాలెం, కూంద్రం పరిధిలోగల గ్రామ సచివాలయ లను ,మండల ప్రాథమిక పాఠశాలలోని పట్టభద్రులని వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్యం ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అనకాపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు ప్రతి ఒక్క

సచివాలయ ఉద్యోగులను ,ఉపాధ్యాయులను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పట్ట భద్రులను అభ్యర్థించారు. అలాగే అధికార పార్టీ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వల్లే సంక్షేమం , అభివృద్ధి జరుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో సుధాకర్ ను గెలిపించాలని కోరారు.

కన్ను తెరిచిన రోజే కన్నుమూసిన మధుర గాయని స్వర్ణలత

స్వర్ణలత పాతకాలపు తెలుగు సినిమా గాయనీమణి. కన్ను తెరిస్తే జననం, కన్ను మూస్తే మరణం రెప్ప పాటే జీవితం ఈ మాట అక్షరాలా నిజం చేసిన అలనాటి హాస్య గీతాల అపురూప గాయనీ స్వర్ణలత జీవితమే రుజువుగా నిలవింది. ఈమె 1950లు నుండి 1970లు మధ్య కాలంలో ఎక్కువగా హాస్యభరితమైన గీతాలు పాడారు. తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, మళయాళ, హిందీ, మొదలగు భాషల్లో కూడా పాటలు పాడారు. ఈమె అసలు పేరు మహాలక్ష్మి. ఈమె పరమానంద దయ్య శిష్యులు చిత్రం ద్వారా చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. అయినప్పటికీ మొదట విడుదలైన చిత్రం ఎన్టీఆర్ తొలిసారిగా పౌరాణిక పాత్ర పోషించిన మాయా రంభ.

స్వర్ణలత కర్నూలు జిల్లా, చాగలమర్రి గ్రామంలో 1928 సంవత్సరంలో మార్చి 10 తేదీన జన్మించింది. చిన్నతనంలో ఎనిమిదేళ్లప్పాటు కృష్ణంగా సంగీతం నేర్చుకుంది. నాట్యం కూడా అభ్యసించింది. పౌరాణిక నాటకాల్లో పద్యాలు చదువుతూ నటించింది. గాత్రకచేరీలు చేసింది. తొలిసారిగా మాయా రంభ (1950) సినిమా కోసం కస్తూరి శివరావు కలిసి 'రాత్రీ పగలనక...' అనే పాటద్వారా తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించింది. కాశీ పోయాను రామా హరీ, ఓ కొంటె బాపగారూ అప్పుచేసి పప్పుకూడు (1959), అంచెలంచెలు లేని మోక్షము (కృష్ణార్జున యుద్ధం (1963), తడికో తడికో అత్తా ఒకింటి కోడలే (1958) వంటి పాటలు పాడారు.

పిదికి 1956 లో వివాహమైనది. ఈమె భర్త పేరు డా. అవరాజ్. వీరికి 9 మంది పిల్లలు: 6 కొడుకులు, 3 కూతుర్లు. ఒక కొడుకు సినీ నటుడు ఆనంద్‌రాజ్. నలుగురు కొడుకులు అమెరికాలో డాక్టర్లుగా స్థిరపడ్డారు. ఇంకొక కొడుకు డాన్సర్ నటరాజ్ . ఒక కూతురు అమెరికాలో డాక్టరు. ఇంకొక కూతురు జూనియర్ స్వర్ణలత కూడా గాయని. భారతీయుడు లో మాయామళ్ళెంద్రా, ప్రేమికుడు లో ముక్కాల ముక్కాబులా, కలిసుందాం రా లో సచ్చావే పాలపిట్ట, చూడాలని వుంది లో రామ్మావిలకమ్మా మొదలైన పాటలు పాడారు. ఈమె 1997 మార్చి 10 న మరణించారు. ఈమె జయంతి మరియు వర్ధంతి కూడా మార్చి 10 నే కావడం కాకతాళీయం. కొందరి జీవితంలో ఇలా జరగడం యాదృచ్ఛికం అయినా స్వర్ణలత పుట్టినరోజు వేడుకలో ధరించిన బంగారు నగల కోసం దుండగులు చంపేశారు. ఆమె మరణించి చాలా కాలం అయినా ఆమె పాడిన అలనాటి హాస్యగీతాలు ఇప్పటి తరాన్ని అలరిస్తూనే ఉన్నాయి.

డా జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. గురువారం జిల్లా అగ్నిమాపక అధికారి కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించి, రక్తదానం చేసిన విద్యార్థులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో గల మరొకరికి ప్రాణం కాపాడటం జరుగుతుందని, దీనిని అర్థం చేసుకొని ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా బలహీన పడతామనే అపోహను వీడాలని, రక్తదానం చేయడం వలన మరింత ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునన్నారు. రానున్న వేసవిలో రక్త నిల్వలు తగ్గుతాయని దానిని దృష్టిలో పెట్టుకొని యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, దీని పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 30 యూనిట్లు రక్తం సేకరిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో అగ్నిమాపక సిబ్బంది, భాస్కర కాలేజ్ డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వాగ్దేవి, డాక్టర్. హరిజగన్ తదితరులు పాల్గొన్నారు..

ఓటర్ ను గుర్తిచడం లో బి.ఎల్.ఓ ల సేవలు వినియోగించుకోవాలి

విజయనగరం: ఎం.ఎల్.సి ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లను గుర్తించడంలో బి.ఎల్.ఓల సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుకు సంబంధించి ఆసిల్వార్లకు ఇప్పటికే సర్కులర్ జారీ చేసామని తెలిపారు. చాలెంజ్ వోట్లు , వోటర్లను గుర్తించడానికి , వోటింగ్ ప్రశాంతంగా జరగడానికి వీరి సేవలను వినియోగించాలన్నారు. గురు వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం.ఎల్.సి ఎన్నికల సందర్భంగా జోనల్ అధికారులకు, పి.ఓ లకు రెండవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ బాధ్యత మొత్తం పి.ఓ పైనే ఉంటుందని స్పష్టం చేసారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రవేశానికి , బైటకు వెళ్ళుటకు వేర్వేరు గా మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువగా ఓటర్లు ఉన్న చోట మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్లను ఏర్పాటు చేయాలన్నారు. క్యూ లైన్ల వద్ద నీడతో పాటు , తాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ఏజెంట్ లకు పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వోటింగ్ కు వచ్చే వారికి స్పష్టంగా అర్థం అయ్యేలా డైరక్షన్ బోర్డు లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ బూత్ లోనికి ఎటువంటి మొబైల్ ఫోన్ లు కాని, కెమెరా లు కాని తీసుకు వెళ్లకూడదని స్పష్టం చేసారు. వి.ఐ.పి లు ఓటింగ్ కు వచ్చేటప్పుడు వారి సెక్యూరిటీ లు, పి.ఏ లను కూడా లోపలికి అనుమతించరాదని, ఒక్క ఓటర్ మాత్రమే వెళ్ళాలని అన్నారు. సాయంత్రం 4 గంటలతో ఓటింగ్ ముగించాలని, 4 గంటలకు క్యూ లో నున్న ఓటర్లకు చిట్టీ లు ఇవ్వాలని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ లో పి.ఓ డైరీ అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ నిబంధనను అనుసరించి డైరీ రాసేలా చూడాలని జోనల్ అధికారులకు సూచించారు. వెయ్యి దాటి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిత్తం పోలింగ్ ప్రక్రియ సీసీ కెమెరా లాలి రికార్డ్ అవుతుండని, నిబంధనల ను అతిక్రమించకుండా పనిచేయాలని అన్నారు. పోలింగ్ రోజున కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు పోల్ సమాచారాన్ని ప్రతి గంటకు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికల విధులలో నున్న అధికారులంతా పోస్టల్ బాలట్ కోసం దరఖాస్తు చేసుకొని, వారి ఓటు ను వినియో గించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గణపతి రావు, డిప్యూటీ కలెక్టర్ పద్మలత, జోనల్ అధికారులు పి.ఓ లు పాల్గొన్నారు.

ఆ ఊరిలో ఇదేం విచిత్రం: టికెట్లు కొంటారు.. కానీ రైలెక్కరు!

సాధారణంగా రైలు ప్రయాణం అంటే టికెట్లు తీసుకునేవారు ఎంత మంది ఉంటారో.. టికెట్లు తీసుకోకుండా ఎక్కేవారు కూడా అలాగే ఉంటారు. టికెట్లు లేకుండా దొంగ ప్రయాణాలు చేసేది రైళ్లలోనే ఎక్కువ. కానీ.. విచిత్రంగా అసలు రైలు ఎక్కకపోయినా కూడా కొంత మంది టికెట్స్ తీసుకుంటున్నారు. ఏంటి నమ్మడం లేదా.. అయితే రండి.. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ సమీపంలో ఉన్న దయాల్ పూర్ రైల్వే స్టేషన్ కు వెళ్లాం...

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ సమీపంలో ఉన్న దయాల్ పూర్ రైల్వే స్టేషన్ను 1954లో నిర్మించారు. కొన్నేళ్ల తర్వాత ప్రయాణికులు లేకపోవడంతో ఈ స్టేషన్ కు ఆదాయం పడిపోయింది. దీంతో 2006లో దీన్ని రైల్వే అధికారులు మూసేశారు.

ఈ క్రమంలో తమ గ్రామంలో రైల్వే స్టేషన్ను తిరిగి ప్రారంభించాలంటూ దయాల్ పూర్ ప్రజలు అనేక పోరాటాలు చేశారు. 2006లో మూతపడినప్పటి నుంచి మళ్లీ రైల్వే స్టేషన్ ను ఓపెన్ చేయాలని పోరాటం చేస్తూ వచ్చారు. దీంతో అధికారులు 2022 జనవరిలో దయాల్ పూర్ స్టేషన్ను తిరిగి ప్రారంభించారు. ఈ క్రమంలో కొన్నాళ్లపాటు టికెట్లు బాగానే అమ్ముడుపోయాయి. ఆ తర్వాత మళ్లీ టికెట్ల అమ్మకాలు పడిపోయాయి.

దీంతో దయాల్ పూర్ నివాసుల్లో ఆందోళన నెలకొంది. ఇన్నేళ్లు కష్టపడి.. తిరిగి తెరిపించుకున్న రైల్వే స్టేషన్ మళ్లీ మూతపడితే తాము ఇబ్బందులు పడతామని ఆలోచించారు. టికెట్ల విక్రయం తగ్గిపోవడంతో ఆదాయం తగ్గి స్టేషన్ మూతపడకుండా ఉండేందుకు గ్రామస్థులు ప్రయాణాలు చేయకపోయినా టికెట్లు కొనాలని నిర్ణయించారు. 2022 డిసెంబర్ వరకు నెలకు సుమారు 700 టికెట్లు అమ్ముడుపోయాయి. కానీ 2023 ప్రారంభం నుంచి టికెట్ల అమ్మకాలు మళ్లీ పడిపోయాయి. దీంతో దయాల్ పూర్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో టికెట్లు కొంటున్నారు. స్టేషన్ ఆదాయం తగ్గిపోయినప్పుడల్లా టికెట్లు కొంటూ వస్తున్నారు. కానీ.. ప్రయాణం మాత్రం చేయరు.

ఏపీలో ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ పోరు-ఏడుగురు వైసీపీ అభ్యర్థుల నామినేషన్-బీఫారాలిచ్చిన జగన్

ఏపీ శాసనమండలిలో ఖాళీ అయిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఈ నెల 23న ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికల్లో వైసీపీ తరపున ఏడుగురు అభ్యర్థులు రంగంలోకి దిగుతున్నారు. ఈ స్థానాలన్నీ వైసీపీ ఏకగ్రీవంగా గెల్చుకునే అవకాశం ఉండటంతో మిగతా వన్నీ లాంఛనమే కానున్నాయి.

వైసీపీ తరపున ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఇప్పటికే పార్టీ విడుదల చేసింది. వీటి ప్రకారం ఏడుగురు అభ్యర్థులు ఇవాళ సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బీఫారాలు తీసుకున్నారు. అనంతరం నామినేషన్ వేసేందుకు అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. సీఎం జగన్ నుంచి బీఫారాలు అందుకున్న వారిలో మర్రి రాజశేఖర్, వివి సూర్యనారాయణ రాజు పెన్మత్స, పోతుల సునీత, కోలా గురువులు, బొమ్మి ఇజ్రాయెల్, జయమంగళ వెంకటరమణ, చంద్రగిరి ఏసురత్నం ఉన్నారు. శాసనమండలి సభ్యులుగా పోటీ చేసేందుకు తమకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్ జగన్ చేతుల మీదుగా బీఫారాలు తీసుకున్న అభ్యర్థులు ఆసంతరం అసెంబ్లీకి వచ్చారు. అక్కడే రిటర్నింగ్ అధికారి వీవీ సుబ్బారెడ్డికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. వీరు సమర్పించిన నామినేషన్లను రిటర్నింగ్ అధికారి మార్చి 14న పరిశీలిస్తారు. అలాగే ఈ నెల 16న నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు కూడా గడువు ఉంటుంది. అప్పటికీ అందరూ బరిలో ఉంటే వారు పోటీలో ఉన్నట్లు నిర్ధారిస్తారు. అలాగే పోటీగా నామినేషన్లేవీ రాకపోతే ఈనెల 23న ఎన్నికలకు బదులుగా ఏకగ్రీవంగా గెలిచినట్లు ప్రకటిస్తారు. పోటీ వస్తే ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు.

ఇద్దరు వధువులు.. ఒక్కడే పెళ్లి కొడుకు.. ఒకేసారి పెళ్లి

ఒకరిని మించి పెళ్లి చేసుకుంటే హిందూ వివాహ చట్టాల ప్రకారం నేరమవుతుంది. అయితే ఇప్పటికే ఉన్న భార్య మరణిస్తేనో విడాకులు ఇచ్చి వేరుపడితేనో మరొకరిని వివాహం చేసుకోవడానికి అవకాశం ఉంది. అలాగే కొన్ని గిరిజన జాతుల్లో మతాల్లో ఒక భార్య ఉండగా ఎంతమందిని అయినా వివాహం చేసుకునే ఆచారాలు ఉన్నాయి. అలాగే ఏకకాలంలో ఇద్దరు ముగ్గురు యువతులను పెళ్లి చేసుకునే వీలు కూడా ఉంది.

ఇప్పుడు ఇలాగే ఖమ్మం జిల్లాలో ఒక యువకుడు ఇద్దరు యువతులను ఒకేసారి పెళ్లి చేసుకోవడం సంచలనంగా మారింది. ఆ యువకుడు ఇద్దరు యువతుల్ని ప్రేమించాడు. డిగ్రీ చదువుతూ ఆ యువతులు ఇద్దరితో ఒకరికి తెలియకుండా మరొకరితో సహజీవనం చేసి వారిద్దరితో బిడ్డల్ని కూడా కన్నాడు. చివరకు పెళ్లి చేసుకోవాలని యువకుడి ఇంట్లో పెద్దలు కోరడంతో అసలు విషయం చల్లగా చెప్పాడు. తాను ఇద్దరు యువతులను ప్రేమిస్తున్నానని వారితో పిల్లలను కూడా కన్నానని ఇద్దరిని పెళ్లి చేసుకుంటానని.. ఒకరిని విడిచి మరొకరితో ఉండలేనని చెప్పాడు. దీంతో యువకుడి తల్లిదండ్రులు యువతుల తల్లిదండ్రులు మొత్తం మూడు కుటుంబాల వారు మాట్లాడుకుని వారికి ఒకేసారి వివాహం చేయాలని నిర్ణయించారు.

ఈ పెళ్లికి సంబంధించిన శుభలేఖ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అలాగే ఆ నోటా ఈ నోటా పాకి అధికారుల దృష్టికి కూడా చేరింది.

ఈ విచిత్ర వివాహం పూర్తి వివరాల్లోకెళ్తే... ఖమ్మం జిల్లా చర్ల మండలం ఎర్రబోరుకు చెందిన మడివి సత్తిబాబుది గిరిజన కుటుంబం. డిగ్రీ వరకు చదివి ఆపేశాడు. ఇదే మండలం దోళిల్లపల్లికి చెందిన స్వప్న కుమారిని ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సత్తిబాబు ప్రేమించాడు. అలాగే వరుసకు మరదలైన కుర్తపల్లికి చెందిన సునీతను సైతం ప్రేమలోకి దించాడు.

ఇలా గత మూడేళ్లుగా సత్తిబాబు.. స్వప్న కుమారి సునితలతో సహజీవనం సాగించాడు. ఈ క్రమంలో స్వప్నకు కుమార్తె సునీతకు కుమారుడు పుట్టారు. దీంతో అమ్మాయిల తల్లిదండ్రులు పెళ్లిచేసుకోవాలని సత్తిబాబును కోరారు. అయితే తాను ఇద్దరిని ఇష్టపడ్డానని.. ఇద్దరినీ పెళ్లాడతానని వారి పెద్దలను ఒప్పించాడు. దీంతో మూడు గ్రామాల పెద్దలు పంచాయతీ నిర్వహించి యువతుల ఇష్టాలను కూడా అడిగి తెలుసుకున్నారు. వాళ్లు కూడా సత్తిబాబును పెళ్లి చేసుకుంటామని.. తమకు అభ్యంతరం లేదని చెప్పడంతో ఎర్రబోరులో వివాహ ఏర్పాట్లు చేసుకున్నాడు.

కాగా.. ఈ పెళ్లి వార్త కాస్త మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారులు మీడియా గ్రామానికి వెళ్లడంతో పెళ్లి కుమారుడు సత్తిబాబు పెళ్లి కుమార్తెలు.. స్వప్న కుమారి సునితల కుటుంబ సభ్యులు భయాందోళన చెందారు. పెళ్లిని ఏమైనా అడ్డుకుంటారేమోననే అనుమానం తలెత్తింది. దీంతో మార్చి 9న చేయాల్సిన వివాహాన్ని మార్చి 8న అర్ధరాత్రి కానిచ్చేశారు.

ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టి ఓటర్లను కలుసుకున్న అలజంగి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బ్యాలెట్ పేపర్ పై గల సీరియల్ నెంబర్ 3 కి ఎదురుగా గల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ పేరుకు ఎదురుగా 1 ఒకటి అంకె ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పార్వతీపురం పురపాలక సంఘం, 25వ వార్డులో గల గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రతీ ఒక్క ఓటర్ ఇంటికి వెళ్ళి సీఎం వైఎస్ జగన్ ప్రతిపాదించిన అభ్యర్థిని తప్పక గెలిపించు కొవాలని పేరు పేరునా అభ్యర్థించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జే సి ఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, కౌన్సిలర్ల నిమ్మకాయల సుధీర్ కుమార్, అర్ చిన్నం నాయుడు, ఎస్ లావణ్య, ఏఎంసి డైరెక్టర్ గండి లక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు ఏం సుందరరావు, ఆకుల శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాసరావు, వి నేతాజి, గండి ప్రభావతి, సుధాకర్, పిఏసి లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి గెలుపు కోసం కార్పొరేటర్ల ప్రచారం

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజువాక నియోజకవర్గంలో తిరుమల నగర్, దువ్వాడ సెక్టార్ లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గల పట్టభద్రులను కార్పొరేటర్లుకలిసి తెలుగుదేశం అభ్యర్థి చిరంజీవి విజయాన్ని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్ 88వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి ముత్యాలపాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అధిథులు మాట్లాడుతూ యం ఎల్. సి. ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థి వేపాద చిరంజివి రావుకి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో తిరుమల నగర్ అసోసియేషన్ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

రక్తదానంతో ఆరోగ్యం : నారాయణం శ్రీనివాస్

విజయనగరం, (విశాఖ సమాచారమ్): రక్తదానంతో పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎన్సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణంశ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ , రామనారాయణం,రోటరీ క్లబ్ విజయనగరం,విజయనగరం రోటరీ పార్వతీదేవి అంచాలియా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లు సంయుక్తంగా నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ రక్తదానం పట్ల అపోహలు విడనాడాలని, రక్తదాన ఆరోగ్యానికి ఎంతో దోహదపడు తుందని అన్నారు. రక్తదాన ప్రాణదానంతో సమానమని, వేసవికాలంలో బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గిపోతాయి కాబట్టి ఆరోగ్యకరమైన వ్యక్తులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

మహిళా దినోత్సవం కానుకగా రియల్ స్టోరి వింటేనే ఒళ్లు గగుర్పొడిచే వీరవనిత కథ ఇది

కుబేరుల కుటుంబంలో పుట్టిన ఆ ఆడపిల్ల దేశం కోసం భర్తనే కడతేర్చి, జైలు కెళ్ళి జీవన చరమాంకంలో పూలు కట్టుకుని, వాటిని అమ్ముకుని బ్రతికింది తప్ప ప్రభుత్వం ముందు చేయిచాచి అడుక్కోలేదు. అండమాన్ నికోబార్ జైలులో కాలాపానీ చెరసాలలో బంధీకృతమై దేశం కోసం తన యెదను కోయించుకుంది తప్ప తమ నాయకుడు బోస్ వాకబు విప్పలేదు. దర్జాగా కూర్చుని కాలుమీద కాలేసుకుని బ్రతకగల జీవితాన్ని కాదనుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆ వీరవనిత పేరు నీరా ఆర్యా. ఇలాంటి ఎందరో త్యాగధనుల రక్తం ధారపోస్తే లభించిన స్వాతంత్ర్యం నేడు బిచ్చం విదిలిస్తే లొంగిపోయే అప్రదిష్ట ప్రస్థానం చూస్తుండటం తీరని చేటు.

నీరా ఆర్య గురించి ఎం.ఎ.జి. ఆంజనేయులు గారి ఆడియో విన్నాక ఇలా ఎందరు ఉన్నారు అని మనసు అల్లాడి పోతుంది. స్త్రీ తన యెదను కోయించుకోవడం కన్నా భయంకరమైన శిక్ష ఏముంటుంది?. నీరా ఆర్య ఉత్తర ప్రదేశ్ వనిత. ధనవంతుల కుటుంబం. తండ్రి సేఠ్ జమ్మల్. కలంకత్తా లో చదువుకుంది. ఆమెకు యుక్త వయసు రాగానే బ్రిటిష్ ప్రభుత్వంలో సి.ఐ.డి ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేసే శ్రీకాంత్ జయరాం దాస్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ పట్ల ఆసక్తి పెరిగి రహస్యంగా రూన్సీ లక్ష్మి రెజిమెంట్ లో చేరి తన దేశ భక్తిని చాటుకుంది నీరా. అదే సుభాష్ చంద్రబోస్ ను పట్టుకునే బాధ్యతను బ్రిటిష్ ప్రభుత్వం ఆమె భర్తకు అప్పగించింది. విధి విచిత్రం అంటే ఇదేనేమో. దేశభక్తి నిండిన భార్య. దేశభక్తుల్ని పట్టించే ఉద్యోగ భర్త. ఈ క్రీడలో చివరకు భర్తను హతమార్చి జైలు పాలైన భార్య వీరవనిత నీరా...

ఎలాగంటే సుభాష్ చంద్రబోస్ ఆంతరంగిక సేనాని అయిన నీరా ఆర్య గురించి భర్తకు తెలిసింది. తనకు బోస్ ను పట్టించమని ఆమెను అడిగాడు భర్త. తాను ఎప్పటికీ అలా చేయనని తెగేసి చెప్పింది నీరా. అయితే ఆమెకు చెప్పకుండా ఓ రోజు రహస్యంగా వెంబడించి వెళ్ళాడు ఆ భర్త. సుభాష్ చంద్రబోస్ కారులో వెళ్తూ కనిపించగానే కాల్చేశాడు. బుల్లెట్టు బోస్ కి కాకుండా డ్రైవర్ కి తగలటంతో బోస్ ప్రమాదం నుండి తప్పించుకున్నారు. తన భర్త ఆగడం పసిగట్టిన భార్య తక్షణం కత్తి దూసి అతని కుత్తుక కోసి ప్రాణాలు తీసేసింది. ఇది సాధ్యమా? దేశభక్తి అంత గొప్పది మరి. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో నీరా ఆర్య చేసిన ఈ తెగువ అసామాన్యమైనది. ఆమె చరిత్ర మరువలేనిది. బ్రిటిష్ ప్రభుత్వం ఆమె నేరాన్ని విచారించి జీవిత ఖైదు విధించింది. ఆమెను కాలాపానీ చెరసాలలో గొలుసులుతో కట్టి ఉంచారు. ఓ రోజు గొలుసులు తెంపే క్రమంలో సుత్తితో ఆమె కాలుపై కొట్టడంతో విలవిలలాడుతూ ఆ వ్యక్తిని తిట్టింది. దాంతో సుభాష్ స్థావరం ఎక్కడో చెప్పమని హింసించారు. తాను నసేమిరా చెప్పనని, ఆయన స్థావరం తన గుండెల్లో ఉందని చెప్పింది. అంతే మదించిన బ్రిటిష్ అధికారి ఆమె రొమ్ములు కోసేయమని ఆజ్ఞాపించాడు. చెట్టు కొమ్ములు నరికే రంపంతో ఆమె కుడి రొమ్ము కోసేశారు. రక్తం చిమ్ముతూన్న ఆమె యెద తెగి నేలపై పడింది. విలవిలలాడుతూ కుప్పకూలిన ఆమె దైన్యావస్థను చూసి వగలబడి నవ్వుకున్న బ్రిటిష్ దమనకాండ ఈ తరానికి ఎలా తెలుస్తుంది.

ఆమె ధైర్యం తెగువ చూసిన అక్కడి భారతీయ వైద్యులు ఆమెకు చికిత్స చేసి బ్రతికించారు. కాలాపానీ జైలులోనే నరక యాతన అనుభవించి, స్వాతంత్ర్యం వచ్చాక ఆమె విడుదలైంది. మారిపోయిన దేశకాల పరిస్థితులల్లో ఆమె హైదరాబాద్ కు చేరుకుంది. చిన్న పూరి గుడిసె వేసుకుని పూలు అమ్ముకుని బ్రతికింది. ఆమె త్యాగం ఎవరికి పట్టలేదు. ఏ స్వాతంత్ర్య పింఛను పొందలేదు. రికమండేషన్ లెటర్స్ తో స్వాతంత్ర్య యోధుల జాబితాలో పేరు చేర్చుకుని చంకలు గుద్దుకున్న వంచకులు ఎందరో... కానీ విషాదం ఏమిటంటే ఆమె వేసుకున్న గుడిసె, ప్రభుత్వ స్థలమని కూల్చేశారు. ఆమె ఎవరినీ దూషించలేదు. అలాగే గాలికి ధూళికి బ్రతికింది. చివరికి 96 ఏళ్ల వయసులో ఆమె 1998 లో మరణించారు. ఈ కథనం మనలో జాలి పుట్టిస్తే అది పెదవి పట్టి విరుపు. దేశభక్తి నింపితే అది నిజమైన గట్టి మలుపు. స్త్రీ జాతి ధైర్యసాహసాలకు, దేశభక్తికి, త్యాగనిరతికి నీరా ఆర్య జీవితం ఈ దేశంలో మహిళలందరికీ స్ఫూర్తి.

మార్చి 5 జన్మించిన నీరా ఆర్య గురించి మహిళా దినోత్సవం రోజున తెలుసుకోవడం సముచితం. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ పట్ల అనాదు దేశభక్తితో ఎందరో మహిళలు చేరి దేశానికి తమ సేవలందించారు. ఈనాడు చిన్న చిన్న సమస్యలకే ఆత్మహత్యలకు దిగుతున్న మహిళలు ఈ కథ విన్నాక తమ జీవితాలను సరైన అవగాహనతో నడుపుకుంటారని ఆత్మవిశ్వాసంతో నడుచుకుంటారని ఆశిద్దాం.

టీ ఎక్కువగా తాగుతున్నారా..?

టీకి సాటి మరే పానీయం ఉండదు. టీని అనేది ఒక.. డ్రింక్ కాదు, ఇదొక ఎమోషన్ అని చాలా మంది అంటూ ఉంటారు. ఎందుకంటే, టీ మన దేశంలో ప్రతి గల్లీలో.. అర్ధరాత్రి అయినా చీప్ కాస్ట్‌లో దొరుకుతుంది. ఉదయమైనా, సాయంత్రమైనా.. టీ తాగుతుంటే మనసుకు హాయిగా ఉంటుంది. మన అలసట అంతా తీరి.. మళ్లీ యాక్టివ్‌గా మారిపోతూ ఉంటాం. శీతాకాలంలో టీ బేస్ట్ మరింత పెరుగుతుంది. ఈ వాతావరణం ఎంజాయ్ చేస్తూ.. టీ సిప్ చేస్తూ ఉంటే వచ్చే ఆనందమే వేరు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యయనం ప్రకారం టీ అలవాటున్న వారికి ఆలోచనాశక్తి, నేర్చుకోవడం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతల నమ్మదిగా ఉంటుందని స్పష్టం చేసింది. ఓ డచ్ అధ్యయనం ప్రకారం రోజూ కనీసం మూడు కప్పులు టీ తాగే వాళ్లలో హృద్రోగ ముప్పు తగ్గని వారికంటే 45 శాతం తక్కువగా ఉంటుంది. అయితే కొంతమంది టీ ప్రియులు.. ఒక రోజులోనే కప్పుల కొద్దీ టీలు లాగించేస్తూ ఉంటారు. టీ పరిమితికి మించి తాగితే.. అనారోగ్యాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గుండెల్లో మంట వేధిస్తుంది..! టీలో ఉండే కెఫెన్ గుండెల్లో మంట, ఎసిడిటీకి కారణం అవుతుంది. ఇందులో ఉండే ఆసిడిక్ గుణాలకు పొట్టలో యాసిడ్ ఉత్పత్తిని పెంచే సామర్థ్యం ఉంది. అందుకే ఎక్కువ మోతాదులో, ఖాళీ కడుపుతో టీ తాగడం మంచిది కాదని చెబుతున్నారు.

తలనొప్పిని ట్రిగ్గర్ చేస్తుంది.. టీలలో ఉండే కెఫెన్‌కి తలనొప్పిని తగ్గించే శక్తి ఉంది. కాబట్టి తలనొప్పిగా ఉంటే.. చాలామంది టీ తాగుతూ ఉంటారు. దీన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటే మాత్రం తలనొప్పికి కారణం అవుతుందని నిపుణులు అంటున్నారు. కాబట్టి ఒకటి లేదా రెండు కప్పులకు మించి తాగకూడదు.

క్యాన్సర్ ముప్పు.. తక్కువ టీ తాగే వారి కంటే రోజువారీ అవసరానికి మించి టీ తాగేవారిలో రొమ్ము క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది.

నిద్రలేమి కారణం అవుతుంది.. టీ ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ నిద్ర సైకిల్‌కు భంగం కలిగే అవకాశం ఉంది. టీలో ఉండే కెఫెన్.. ఇది మెలటోనిన్ అనే హార్మోన్ చర్యను అడ్డుకుంటుంది. మెలటోనిన్.. మెదడుకు విశ్రాంతి ఇస్తుంది. దీని కారణంగా నిద్రకు భంగం కలిగే అవకాశం ఉంది.

పెప్టెన్సీ టైమ్‌లో సమస్యలు వస్తాయి.. టీ ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ నిద్ర సైకిల్‌కు భంగం కలిగే అవకాశం ఉంది. టీలో ఉండే కెఫెన్.. ఇది మెలటోనిన్ అనే హార్మోన్ చర్యను అడ్డుకుంటుంది. మెలటోనిన్.. మెదడుకు విశ్రాంతి ఇస్తుంది. దీని కారణంగా నిద్రకు భంగం కలిగే అవకాశం ఉంది.

పెప్టెన్సీ టైమ్‌లో సమస్యలు వస్తాయి.. టీ మితంగా తాగితే.. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కానీ, మీరు లిమిట్ లేకుండా తాగితేనే.. ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. రోజుకు 2-3 కప్పుల టీ అకాల మరణం, గుండె జబ్బులు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

వేసవిలో మిర్చి ఎక్కువరోజుల పాటు నిల్వ ఉండాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!

వేసవి కాలం మొదలైంది. ఈ సీజన్ స్టార్ట్ అయ్యిందంటే చాలు.. కూరగాయలు త్వరగా పాడైపోతూ ఉంటాయి. ఉదయం మార్కెట్ నుంచి తీసుకొచ్చిన కూరగాయలు కూడా.. సాయంత్రానికి వడిలిపోతూ ఉంటాయి. ఫ్రిడ్జ్‌లో పెట్టినా కానీ, ఫ్రెషగా ఉండవు. వాటిలో పచ్చిమిర్చి కూడా ఒకటి. పచ్చిమిర్చి లేకుండా ఏ వంట కూడా పూర్తి కాదు. అందుకే.. చాలా మంది వారం, పదిరోజులకు సరిపడా పచ్చిమిర్చి కొనేస్తూ ఉంటారు. కొన్నిసార్లు తక్కువ రేటుకు వస్తుందని ఎక్కువగా కొంటూ ఉంటారు. కానీ, వేసవికాలంలో పచ్చిమిర్చి త్వరగా వడలిపోతూ ఉంటాయి. కొన్ని రోజులకు పచ్చిమిర్చి కాస్త.. ఎండిపోతూ ఉంటాయి.

వారం నుంచి 2 వారాలు నిల్వ ఉండాలంటే..

మీరు పచ్చిమిర్చిని కొన్ని వారాల పాటు ఫ్రెషగా ఉంచుకోవాలంటే.. జిప్ లాక్ బ్యాగ్‌లో ఉంచడం ఉత్తమమైన మార్గం. మీ జిప్ లాక్ బ్యాగ్ స్టోర్ చేయడానికి ముందు, మిరప కాయల తొడిమలు తీయండి. తొడిమలు తీసిన పచ్చిమిర్చిని జిప్‌లాక్ బ్యాగ్ వేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి. మీరు అవసరమైనప్పుడు.. తీసి వాడుకోవచ్చు.

నెలపాటు నిల్వ ఉండాలంటే..

పచ్చిమిర్చి నెలపాటు నిల్వ ఉంచాలంటే.. వాటిని శుభ్రంగా కడగాలి. చెడిపోయిన మిర్చిని బయటపారేయాలి. ఇవి, మిగిలిన మిరపకాయలనూ పాడు చేస్తాయి. వీటిని పేపర్ టవల్‌పై ఆరబెట్టండి. పచ్చిమిర్చి తొడిమలు తీసి, గాలి చొరబడని డబ్బాలో పేపర్ టవల్ వేసి, పైన పచ్చిమిర్చి వేయాలి. దానిపై మళ్లీ పేపర్ టవల్ లేయర్ వేయండి. ఇప్పుడు మూతపెట్టి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచండి. ఇలా చేస్తే మిర్చి నెలపాటు పాడవ్వకుండా ఉంటాయి.

సంవత్సరం పాటు నిల్వ ఉండాలంటే..

వారం రోజుల్లో పాడయ్యే.. మిర్చి ఏడాది పాటు ఎలా నిల్వ ఉంటుందని ఆశ్చర్యపోతున్నారా. పచ్చిమిర్చి ఏడాదిపాటు నిల్వ ఉండాలంటే.. చెంచా వెనిగర్ నీళ్లలో వేయండి. ఈ నీటిలో పచ్చిమిర్చి వేసి కొంతసేపు ఉంచండి. ఇప్పుడు నీళ్లతో శుభ్రం చేసి.. పేపర్ టవల్‌పై ఆరబెట్టండి. ఆ తర్వాత మిర్చీ తొడిమలు తొలగించండి. వీటిలో చెడిపోయిన మిర్చినని తొలగించండి. ఆ తర్వాత మిర్చిని జిప్ లాక్ బ్యాగ్, ఎయిర్ టైట్ కంటైనర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి.

పేస్ట్ కూడా స్టోర్ చేసుకోవచ్చు..

పచ్చి మిరపకాయల తొడిమలు తీసి, వాటిని శుభ్రం చేయండి. వీటిని పేపర్‌టవల్‌పై ఆరబెట్టండి. మిర్చిపై నీళ్లు ఆరిన తర్వాత.. మిక్సీలో నీళ్లు వేయకుండా.. పేస్ట్ చేసుకోండి. ఈ పేస్ట్‌ను శుభ్రమైన డబ్బలో తీసుకుని ఫ్రిజ్‌లో స్టోర్ చేసుకోండి. ఈ పేస్ట్ కొన్ని నెలల పాటు నిల్వ ఉంటుంది. మీరు పచ్చళ్లలో, పులుసులలో ఈ పేస్ట్ వాడుకోవచ్చు.

ఈ జాగ్రత్తలు తీసుకుంటే.. ఆడవాళ్లకు ?ఆస్టియోపోరోసిస్ రాదు..!



ఆస్టియోపోరోసిస్.. దీన్నే బోలు ఎముకల వ్యాధి అని కూడా అంటారు. భారతదేశంలో 18-59 వయస్సు గల ప్రతి 5 మందిలో ఒకరు ఆస్టియోపోరోసిస్‌తో బాధపడుతున్నారు. ఇది మహిళల్లో ఎక్కువగా కనిపించే సమస్య. ప్రపంచంలో యాభై ఏళ్లు పైబడిన ముగ్గురు మహిళల్లో ఒకరికి, తమ జీవితకాలంలో ఆస్టియోపోరోసిస్ కారణంగా.. ఎముకలు విరిగే ప్రమాదం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆస్టియోపోరోసిస్ వల్ల ఎముకల సాంద్రత తగ్గడం, ఎముకలో పగుళ్లు వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా ఎముకలు బలహీనపడి విరిగిపోయే ప్రమాదం ఉంది. తుంటి ఎముకలు, పక్క బెముకలు, మణికట్టు ఇంకా వెన్నెముక వంటి ఎముకలు ఫ్రాక్చర్ అయ్యే ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఆస్టియోపోరోసిస్ దీర్ఘకాలిక పరిస్థితి అయినప్పటికీ, తగిన లైఫ్‌స్టైల్, పోషకాహారం, మంచి ట్రీట్మెంట్‌లో ఈ సమస్యలను నివారించవచ్చని డాక్టర్ దిలీప్ నందమూరి అన్నారు. మహిళల్లో బోలు ఎముకలు వ్యాధిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అన్నారు.

కాల్షియం, విటమిన్ డి తీసుకోండి.. ఎముకల ఆరోగ్యానికి కాల్షియం, విడమిన్ D చాలా అవసరం. 70 శాతం ఎముకలు కాల్షియం, ఫాస్ఫేట్ తోనే తయారవుతాయి. విటమిన్ డీ శరీరం కాల్షియంను గ్రహించడంలో సహాయపడుతుంది. 19-50 సంవత్సరాల వయస్సు గల మహిళలు రోజుకు 1000 మిల్లీగ్రాముల కాల్షియం, 600-800 ఇంటర్నేషనల్ యూనిట్ల విటమిన్ D తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మహిళలు తమ ఆహారం, సప్లిమెంట్ల ద్వారా తగినంత మొత్తంలో కాల్షియం తీసుకోవాలని డాక్టర్ దిలీప్ అన్నారు. మీ డైట్‌లో డైరీ ఉత్పత్తులు, చీజ్, సోయాబీన్స్, ఆకుకూరలు, చేపలు, తృణధాన్యాలు వంటి ఆహారం ఎక్కువగా తీసుకోండి. విటమిన్ డీ పొందడానికి ఉదయం పూట కొంత సమయం సూర్యరశ్మిలో గడపండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి..

ఎముకలును దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. వ్యాయామం చాలా అవసరం. ఆస్టియోపోరోసిస్ నివారించడానికి ప్రతిరోజూ.. వాకింగ్, డాన్స్, వెయిట్ లిఫ్టింగ్ వంటి వర్కవుట్స్ చేయండి. ఇవి మీ ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. మహిళలు రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

స్మోకింగ్, ఆల్కహాల్‌కు దూరంగా ఉండండి..

అతిగా స్మోకింగ్ చేయడం, ఆల్కహాల్ తాగినా.. బోలు ఎముకల వ్యాధి ముప్పు పెరుగుతుంది. మహిళలు ధూమపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ దిలీప్ సూచించారు. మధ్యపానం మితంగానే తీసుకోవాలని అన్నారు.

హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ...

హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ.. మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఆస్టియోపోరోసిస్ నివారించడానికి సహాయపడుతుంది. మెనోపాజ్ తర్వాత శరీరం ఉత్పత్తి ఆగిపోయిన హార్మోన్ల భర్తీకి HRT సహాయపడుతుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. వేడి ఆవిర్లు, యోని పొడిబారడం వంటి మెనోపాజ్ లక్షణాలను నుంచి ఉపశమనం పొందడానికి HRT సహాయపడుతుంది. HRT కారణంగా.. కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి.. వీటి గురించి మా డాక్టర్‌ను అడిగి తెలుసుకోండి.

మందులు తీసుకుంటా..

ఆస్టియోపోరొసిస్ సమస్యను దూరం చేయడానికి అనేక మెడిసిన్స్ సహాయపడతాయి. అలెండ్రోనేట్, రైస్‌డ్రోనేట్ వంటి బిస్ఫాస్ఫోనేట్‌లు ఎముక క్షీణతను తగ్గించడానికి, ఎముక సాంద్రతను పెంచడానికి తోడ్పడతాయి. డెనోసుమాబ్, టెరిపరాటైడ్ వంటి మందులు బోలు ఎముకల వ్యాధిని నిరోధించడంలో సహాయపడతాయి. మహిళలు వారి ప్రత్యామ్నాయాల గురించి వైద్యుడిని సంప్రదించడం మేలు.

ఎముక సాంద్రత పరీక్ష..

65 ఏళ్లు పైబడిన మహిళలు బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని గుర్తించడానికి ఎముక సాంద్రత పరీక్ష చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బోలు ఎముకల వ్యాధి కుటుంబ చరిత్ర ఉన్నవారు, ఇప్పటికే ఎముకలు బలహీనంగా ఉన్న మహిళలకు ఆస్టియోపొరొసిస్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. ఎముక సాంద్రత పరీక్ష చేయించుకుంటే.. మొదట దశలోని దీనిని గుర్తించి, నివారించగలం.

హెల్తీ యెయిట్ మెయింటేన్ చేయండి..

ఆస్టియోపొరొసిస్ సమస్యను నివారించడానికి.. హెల్తీ యెయిట్ మెయింటేన్ చేయడం చాలా ముఖ్యం. తక్కువ బరువు ఉన్న స్త్రీలకు ఎముక సాంద్రత తక్కువగా ఉండటం వల్ల బోలు ఎముకల వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అధిక బరువు ఉన్న స్త్రీలు ఎక్కువగా పడిపోతూ ఉంటారు, ఏళ్లలో ఎముకలు ఫ్రాక్చర్స్ ఎక్కువగా ఉంటాయి. . మహిళలు సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల.. హెల్తీ యెయిట్ మెయింటేన్ చేయవచ్చు.

మీ వయస్సు 50 దాటిందా డిమెన్షియా వస్తుందేమోనని భయమా

వయస్సు పెరిగే కొద్ది మతిమరుపు పెరగడం సహజమే, దీనికి ప్రధాన కారణం డిమెన్షియా జబ్బు, అయితే వ్యాధిని కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. అలాంటి చిట్కాలు ఏంటో తెలుసుకుందాం. బోస్టన్‌లోని అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ విభాగం వారు డిమెన్షియా పై ఆధారపడిన అధ్యయనం ఫలితాలు సమర్పించారు. డిమెన్షియా గురించి మనం తెలుసుకోవలసిన అసలు విషయం ఏమిటంటే, మీ అలవాట్లు మీ డిమెన్షియా ప్రమాదాన్ని మరింత ఎక్కువగా ప్రభావితం చేస్తాయి.

ఈ పరిశోధనలో శుభవార్త ఏమిటంటే, మధ్యవయస్సులో ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే వ్యక్తులు డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. వృద్ధులకు డిమెన్షియా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. 65 ఏళ్లు పైబడిన వారిలో 5% నుంచి 8% మంది ఏదో ఒక రకమైన డిమెన్షియాతో బాధపడుతున్నారు. ప్రపంచంలో 55 మిలియన్ల మంది ప్రజలు డిమెన్షియా తో బాధపడుతున్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా డిమెన్షియా ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. డిమెన్షియా రిస్క్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోగలిగే 5 అలవాట్లను గురించి తెలుసుకుందాం.

బెర్రీ పండ్లు తినడం వల్ల డిమెన్షియా రిస్క్ తగ్గుతుంది: ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి పౌష్టికాహారం చాలా ముఖ్యం. బెర్రీస్ తినడం వల్ల డిమెన్షియా, అల్జీమర్స్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఇందులో ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ కాంపౌండ్స్, ఫైబర్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి.

డిమెన్షియాకు విటమిన్ డి కనెక్షన్: డిమెన్షియాతో బాధపడుతున్న వ్యక్తి జ్ఞాపకశక్తి బలహీనంగా ఉంటుంది. దీంతో రోజువారీ పనులు చేసుకోలేకపోతారు. విటమిన్ డి లోపంతో 60 ఏళ్లు పైబడిన వారిలో మానసిక బలహీనత పెరుగుతుందని పరిశోధనలో వెల్లడైంది. అందుకే విటమిన్ డి లోపం ఉండకూడదు. విటమిన్ డి ప్రధాన మూలం సూర్యకాంతి. విటమిన్ డి డిమెన్షియా ప్రమాదాన్ని 33 శాతం తగ్గిస్తుంది.

బరువును అదుపులో ఉంచుకోండి: ఆరోగ్యంగా ఉండటానికి సులభమైన మార్గం మీ బరువును అదుపులో ఉంచుకోవాలి. మీరు మీ పెరుగుతున్న బరువును కూడా నియంత్రించాలనుకుంటే, మీ రోజును గొరువెచ్చని నీటితో ప్రారంభించండి. బరువు అదుపులో ఉండాలంటే ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలి. ప్రాసెస్ చేసిన వేయించిన ఆహారం మీ బరువును పెంచుతుంది. రాత్రి సమయానికి నిద్రపోవాలి.

వారానికి 5 రోజులు 30 నిమిషాలు యోగా చేయాలి: శారీరక శ్రమ డిమెన్షియా ప్రమాదాన్ని 50 శాతం తగ్గిస్తుంది. ప్రతి ఒక్కరూ వారానికి 5 రోజులు కనీసం 30 నిమిషాలు లేదా 45 నిమిషాలు వ్యాయామం చేయడం అవసరం. దీని వల్ల శరీరంలో అన్ని విధులు సజావుగా సాగుతాయి.

మధుమేహం రక్తపోటు నియంత్రణలో ఉంచడం: మధుమేహం ఉన్నవారిలో డిమెన్షియా వచ్చే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువ. కాబట్టి అలాంటి వారు రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవాలి. ధూమపానం, మద్యం సేవించడం వల్ల బీపీ పెరుగుతుంది. అందుకే ధూమపానానికి దూరంగా ఉండండి.

చర్మం చల్లగా ఉండటానికి సూపర్ ఫేస్ ప్యాక్!

వేసవి ప్రారంభంతో, చాలామంది ఎండలో వెళ్ళడానికి భయపడుతున్నారు. ఏప్రిల్, మేనెల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, ఈ సమయంలో ఆరోగ్యంతో పాటు, చర్మ సంరక్షణ కూడా ముఖ్యమే. మీరు ఎండలో వెళ్ళినప్పుడు, మీరు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, చర్మం బర్న్ అవుతుంది. ఇంకా వేసవిలో చెమట కారణంగా చర్మ రంధ్రాలు మూసుకోవడం, చర్మ రంగు మారడం, వాపు వంటి సమస్యలు ఉంటాయి.

అంతేకాక, ఎండలకు చర్మ రంగులో కూడా మార్పు వస్తుంది. చర్మం బర్న్ అయినట్లు, నల్లగా స్కిన్ టాన్ ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి, చర్మ కణాలను చల్లగా మరియు రిఫ్రెష్ చేయడానికి వేసవిలో కొన్ని ఫేస్ ప్యాక్‌లను ఉపయోగించడం మంచిది. అందుకోసం చర్మాన్ని చల్లటి నీటితో శుభ్రపరుచుకోవడం మరియు శరీరాన్ని చల్లగా ఉంచడం మాత్రమే సరిపోదు. వీటి నివారణకు ఇంట్లోనే కోల్డ్ మాస్క్ లను ఉపయోగించవచ్చు.

ఎండాకాలంలో మీ చర్మం చల్లగా ఉండటానికి సహాయపడే ఫేస్ ప్యాక్‌లు ఇక్కడ ఉన్నాయి. పండ్లు శరీరాన్ని చల్లబరుస్తున్న పండ్ల మాదిరిగా చర్మానికి చల్లగా సహాయపడతాయి.

మామిడి ఫేస్ ప్యాక్ మామిడి వేసవిలో లభిస్తుంది. 1 టేబుల్ స్పూన్ మామిడి గుజ్జు తీసుకొని, 1 టేబుల్ స్పూన్ గోల్డ్ క్రీమ్, 1 టేబుల్ స్పూన్ చల్లని పాలు వేసి ముఖం, చేతులు మరియు కాళ్ళను కడగాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది

పుచ్చకాయ ఫేస్ ప్యాక్ పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. వేసవిలో పుచ్చకాయ కొనుగోలు చేసే వారి సంఖ్య అత్యధికం. మీ ఇంటిలో పుచ్చకాయ ఉంటే, 1/2 కప్పు పుచ్చకాయ గుజ్జు 1 టేబుల్ స్పూన్ పెరుగుతో కలపండి, ముఖం, చేతులు మరియు కాళ్ళపై రుద్దండి మరియు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

అరటి కాయ: అరటిపండును మెత్తగా పేస్ట్ చేసి ముఖం , కాళ్ళు, చేతులకు అప్లై చేసి మర్దన చేయాలి. ఇది వేసవిలో చర్మం చల్లగా ఉండటానికి సహాయపడుతుంది.

కలబంద: కలబంద రసం నాలుగు టేబుల్ స్పూన్లు, అందులోనే ఒక టేబుల్ స్పూన్ పెరుగు కలిపి , ముఖానికి మెడకు , చేతులకు అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది. వేసవిలో చర్మాన్ని చల్లగా ఉంచుతుంది. పెరుగు న్యాచురల్ బ్లీచింగ్ లక్షణాలను కలిగి ఉంది.

పెరుగు ఫేస్ ప్యాక్ పెరుగు చర్మం రంగును పెంచడానికి సహాయపడుతుంది. మీరు వేసవిలో వారానికి రెండుసార్లు అలాంటి పెరుగును కడిగితే, దానిని చేతులు, కాళ్ళు మరియు ముఖానికి వర్తించండి మరియు చర్మం శుభ్రం చేయబడుతుంది మరియు చర్మం మెరుగుపడుతుంది.

దోసకాయ ఫేస్ ప్యాక్ దోసకాయ కూడా వేసవిలో లభిస్తుంది. ఆటువంటి దోసకాయను కొనండి మరియు రసాన్ని రుబ్బు, అలాగే 3 టేబుల్ స్పూన్ల చక్కెర మరియు 1 టీస్పూన్ పెరుగు, మీ ముఖం మీద కొద్దిసేపు వర్తించండి, చల్లటి పాలతో నానబెట్టి, ఆపై చల్లని పాలతో శుభ్రం చేసుకోండి. ఇది చర్మ కణాలను రిఫ్రెష్ చేస్తుంది.

పైనాపిల్ ఫేస్ ప్యాక్ పైనాపిల్ రసం తీసుకొని ముఖం, చేతులు మరియు కాళ్ళపై రుద్దండి మరియు గులాబీ నీటితో తుడిచి, ఆపై 15 నిమిషాలు చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. అలా చేయడం వల్ల చర్మ చికాకును నివారిస్తుంది.

టమోటో ఫేస్ పాక్: ఒక టేబుల్ స్పూన్ టమోటో గుజ్జులో ఒక టేబుల్ స్పూన్ తేనె కలిపి రెండింటిని బాగా కలపి ముఖానికి ప్యాక్ వేసుకుని అరగంట తర్వాత శుభ్రం చేసుకోండి. టమోటోలు తేనె రెండూ చర్మంను చల్లగా ఉంచడంలో అద్భుతాలు చేస్తాయి.

12 వ వార్డులో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో అరిలోవ సెక్టార్ -3లో గల లీలా సుందరయ్యనగర్ లో ఉన్న సెంటెన్స్ నవజీవన్ ఆరోగ్య కేంద్రం విశాఖ మెరియా మ్యూట్యల్లీ ఎయిడెడ్ మహిళా సొసైటీ బ్యాంకులో ఉన్న పట్టభద్రులైన సిస్టర్స్ ను మరియు మిగతా స్టాఫ్ ను కలిసి వారియొక్క మొదటి ప్రాధాన్యత ఓటు(1)ను తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు వేసి అధ్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఒమ్మి అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం మహిళ భద్రతకు ఎన్నో వాగ్దానాలు చేసి మాట తప్పి మడం తిప్పినటువంటి జలగన్న నిరుద్యోగ యువతను ఎలా మోసం చేసాడో పట్టభద్రులకు తెలియ పరుస్తూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు గెలిపించాలని కోరుతూ అభ్యర్థి యొక్క నమూనా బ్యాలెట్ పేపర్ కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమం లో విశాఖ పార్లమెంట్ అర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం , పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఎరువాక నన్యాసి రావు ,ఇళ్ళా లక్ష్మి, బండారు శంకర్రావు,కొత్తలి గోపాల్,దువ్వి తాతారావు , రేపాక బసవ దేవుళ్ళు,నమ్మ గణేష్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి, పటిష్ట ఏర్పాట్లతో పదో తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేయాలని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్లో డీఆర్వో.. జిల్లాలో పదో తరగతి రెగ్యులర్ పరీక్షలతో పాటు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షల నిర్వహణపై రెవెన్యూ, పాఠశాల విద్య, ఓపెన్ స్కూల్ సొసైటీ, పోస్టల్, పోలీస్, రవాణా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్టీసీ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాలు, పరీక్ష పత్రాల స్టోరేజ్ పాయింట్లు, పోలీస్ బందోబస్తు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, వివిధ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రెగ్యులర్ ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్మీడియెట్) పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రెగ్యులర్ పదో తరగతి పరీక్షలు 136 కేంద్రాల్లో జరగనున్నాయని వాటిలో 99 బి కేటగిరీ సెంటర్లు, 37 సీ కేటగిరీ సెంటర్లు ఉన్నట్లు వివరించారు. ఈ పరీక్షలు రాసేందుకు 29,988 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గం. నుంచి 12.45 గం. వరకు పరీక్షలు జరగనున్నాయని వెల్లడించారు. అదే విధంగా ఓపెన్ (ఎస్ఎస్సీ, ఇంటర్) పరీక్షలు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 5.30 గం. వరకు జరగనున్నట్లు తెలిపారు. వీటికి 7,341 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు వివరించారు. పరీక్ష పత్రాలను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చడం దగ్గరి నుంచి జవాబు పత్రాలను తిరిగి పంపేవరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, పరీక్ష అనంతరం తిరిగి ఇళ్లకు చేరుకునేలా ఆర్టీసీ సర్వీసులు నడపాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంప్లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యల విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని డీఆర్వో అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ జిల్లా డీఈవో కేవీస్వీఎస్ అన్నపూర్ణ, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వి.రాజశేఖర్, డీసీఈబీ సెక్రటరీ ఎం.వెంకటరావు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి పి.సాయివెంకటరమణ, డీపీవో ఆర్.విక్టర్, మెడికల్ ఆఫీసర్ డా. పావని, ఎంఎచ్వో డా. పృథ్వీచరణ్ తదితరులు హాజరయ్యారు.

చైనా, పాక్‌ల నుంచి భారత్ భద్రతకు ముప్పు

అమెరికన్ ఇంటెలిజెన్స్ హెచ్చరిక

న్యూఢిల్లీ: పాకిస్థాన్, చైనాలతో భారత దేశ సంబంధాల్లో ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందని అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 2020లో గాల్వన్ లో జరిగిన ఘర్షణ పరిస్థితులు కొనసాగుతాయని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో హింసాత్మక చర్యలకు పాల్పడితే, పాకిస్థాన్ భారత దేశం ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉందని అంచనా వేసింది. వార్షిక ముప్పు అంచనా నివేదికలో అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్ చైనా భారత దేశం మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో అమెరికా తక్షణమే దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడవచ్చునని ఈ నివేదిక పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేటి కాలపు యుద్ధ లక్షణాలను నిర్వచించే యుద్ధమని చెప్పు, అంతర్జాతీయ నిబంధనలను మార్చడం, పొరుగు దేశాలను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతూ, నిబంధనల ఆధారిత ప్రపంచ పరిస్థితులను మార్చే సామర్థ్యం చైనాకు ఉందని తెలిపింది. వివాదాస్పద సరిహద్దుల వెంబడి భారత్, చైనా తమ తమ సైన్యాలను పెద్ద ఎత్తున మోహరించిన విషయాన్ని ఈ నివేదిక ప్రస్తావించింది. అణ్వాయుధ సామర్థ్యంగల ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపింది. దీనివల్ల అమెరికన్లకు, అమెరికా ప్రయోజనాలకు ప్రత్యక్ష ముప్పు ఉండే అవకాశం ఉందని, ఫలితంగా అమెరికా జోక్యం అవసరమవుతుందని పేర్కొంది.ఉగ్రవాదులకు మద్దతివ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సైనిక బల ప్రయోగానికి దిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో అశాంతిని, హింసను సృష్టించినాటి భారత దేశంలో ఉగ్రవాద దాడి జరిగినా మోదీ ప్రభుత్వం పాకిస్థాన్‌పై విరుచుకుపడే అవకాశం ఉందని పేర్కొంది.

ఉత్సాహంగా మహిళా దినోత్సవం

విజయనగరం: మహిళా దినోత్సవ సంబరాలు మిన్నంటాయి. జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఈ వేడుకలు గురువారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాలు ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలతో హోరెత్తాయి. బాల్య వివాహాలను నిర్మూలించాలని, టీనేజ్ గర్భాలను నివారించాలని నినాదాలు చేశారు. జిల్లా చరిత్రలోనే తొలిసారిగా, జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీలు, మానవ హారాలు, సదస్సులు తదితర అవగాహనా కార్యక్రమాలు ప్రజల్ని చైతన్య పరిచాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, సఖి గ్రూపు సభ్యులకు వ్యాసరచన, వక్తృత్వం, క్రీడా పోటీలను నిర్వహించగా, విజేతలకు గురువారం ఆయా మండల కేంద్రాల్లో బహుమతులు అందజేశారు. పలుచోట్ల ఫుడ్ ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. వివిధ రంగాల్లో ప్రసిద్ధ, ప్రముఖ మహిళలకు, అధికారులకు ఈ సందర్భంగా సన్మానించి, వారి ప్రతిభను, చేసిన సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీలు, ఎంఈఓలు, ఇతర శాఖల మండల స్థాయి అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, పొదుపు సంఘాల సభ్యులు, సచివాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా మండలాల్లో మహిళా దినోత్సవ వేడుకలు

ఎస్.కోటలో ఘనంగా మహిళా దినోత్సవం

జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి ఆదేశాల మేరకు ఎస్.కోట మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. 8వ తేదీన హోలీ కారణంగా సెలవుదినం కావడంతో 9వ తేదీ గురువారం నాడు ఈ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి దేవీ బొమ్మ సెంటర్ వరకు మండల ప్రత్యేక అధికారి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి.ఎస్.ఎన్.డొర నేతృత్వంలో వెయ్యి మంది మహిళలతో ర్యాలీ నిర్వహించి అక్కడ పాఠశాల విద్యార్థినులతో కలసి మానవహారం ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు నిరోధించాలని కోరుతూ మహిళలు, బాలికలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళలతో బాల్యవివాహాలు నిరోధిస్తామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు సఖి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

గజపతినగరంలో...

మండల కేంద్రమైన గజపతినగరంలో మహిళా దినోత్సవ వేడుకలు మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి

ప్రాజెక్ట్‌ను రూపొందించిన క్షణం నుండి స్టార్టప్‌లలో సమాన లబ్ధిదారులుగా ఉండే బాధ్యతను చేపట్టడానికి పరిశ్రమ సిద్ధంగా ఉండాలి

విజయవాడ, (పీఐబీ): ప్రాజెక్ట్‌ను రూపొందించిన క్షణం నుండి స్టార్టప్‌లలో సమాన లబ్ధిదారులుగా ఉండే బాధ్యతను చేపట్టడానికి పరిశ్రమ సిద్ధంగా ఉండాలని కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) సైన్స్ & టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) ఎర్త్ సైన్సెస్ పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి మరియు అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హైదరాబాద్‌లో అన్నారు. స్టార్టప్‌లను జీవనోపాధితో అనుసంధానించడం ద్వారా దీర్ఘకాలంలో నిలదొక్కుకోవడమే కాకుండా, సమకాలీన ప్రపంచ ప్రమాణాల ప్రకారం భారతీయ పరిశ్రమకు విలువ జోడింపును తీసుకురావడానికి కూడా ఇది చాలా అవసరం అని ఆయన అన్నారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐ ఐ సీ టీ) లో పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు మరియు ఇన్నోవేటర్‌ల ప్రత్యేక సెషన్‌లో, అంతకుముందు ప్రముఖ పారిశ్రామికవేత్తల ప్రతినిధులతో ఒక గంటకు పైగా పరస్పరం పరస్పరం సంభాషిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. హైదరాబాద్ ఆరోగ్యం మరియు సంపద గమ్యస్థానంగా అలాగే ఈ ప్రాంత ఫార్మా రాజధానిగా ప్రసిద్ధి చెందింది. అందువల్ల, బజసిటి అభివృద్ధి చేసిన ప్రత్యేక నైపుణ్యం కలిగిన మానవశక్తి హైదరాబాద్‌లోని ఫార్మా మరియు బయోటెక్ పరిశ్రమలో అలాగే సాధారణంగా సహజంగా భారతదేశంలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆయన అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో, అనేక దశాబ్దాల తర్వాత మొదటిసారిగా, మనకు సమర్థ రాజకీయ నాయకత్వం మరియు సుపరిపాలనా యంత్రాంగం ఉంది. ఇది వాడుకలో లేని నిబంధనలను వదలివేయడానికి మరియు ప్రారంభ సౌలభ్యం కోసం సంస్కరణలను తీసుకురావడానికి అనుకూలంగా ఉంటుంది. అలాగే వ్యాపార సౌలభ్యం కోసం సంస్థాగతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఏధానపరమైన జాప్యాలను నివారించడానికి అనవసరమైన నిబంధనలు తొలగించడానికి ఖచ్చితమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలని పరిశ్రమ నాయకులకు ఆయన సూచించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని హైదరాబాద్ ఫార్మా సిటీ ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మాస్యూటికల్ పరిశ్రమల ఆర్ అండ్ బీ మరియు తయారీపై దృష్టి తో ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ క్లస్టర్. ఈ క్లస్టర్‌కు జాతీయ మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యతను బట్టి భారత ప్రభుత్వం నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫాక్చరింగ్ జోన్‌గా గుర్తించిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబడిన హైదరాబాద్ ఫార్మా సిటీ ఔషధ విలువ గొలుసు అంతటా పరస్పర దోహద సహజీవనం యొక్క నిజమైన విలువను ఉపయోగిస్తుందని మంత్రి తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 37 సీ ఎస్ ఐ ఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ %ఎ% ఇండస్ట్రియల్ రీసెర్చ్) లాబ్‌లలో ప్రతి ఒక్కటి విభిన్నమైన ప్రత్యేక రంగ కృషి కి అంకితం చేయబడింది . "ఒక వారం, ఒక లాబ్" ప్రచారం ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తోంది. వారు చేస్తున్న పనిని ప్రదర్శించడం ద్వారా ఇతరులు దానిని ఉపయోగించుకోవచ్చు మరియు లబ్ధిదారులు దాని గురించి తెలుసుకుంటారు. వర్తమాన అవసరాలకు అనుగుణంగా నూతన పరివర్తన తో, సీ ఎస్ ఐ ఆర్ కోసం కొత్త టాగ్‌లైన్ - "సీ ఎస్ ఐ ఆర్-ది ఇన్నోవేషన్ ఇంజిన్ ఆఫ్ ఇండియా" రూపొందించామని అని ఆయన అన్నారు. 4,500 మందికి పైగా శాస్త్రవేత్తల సమూహంతో, సీ ఎస్ ఐ ఆర్ అమృత్ కాల్‌లో గ్లోబల్ సెంటర్స్ ఆఫ్ ఇన్నోవేషన్స్‌గా ఉద్భవించగలదని మరియు పునరుజ్జీవింపజేయగలదని మంత్రి ఉద్ఘాటించారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, మే 2014 నుండి అన్ని వైజ్ఞానిక ప్రయత్నాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చురుకైన మరియు నిరంతర మద్దతుతో, భారతదేశం సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (ఎస్‌టిఐ) పర్యావరణ వ్యవస్థలో ప్రతి రోజు కొత్త శిఖరాలను ఎదుగుతోందని అన్నారు. 2015 వరకు గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 130 దేశాల్లో మన దేశం 81వ స్థానంలో ఉన్నామని, అయితే 2022 నాటికి 40వ స్థానానికి చేరుకున్నామని, నేడు పీహెచ్‌డీల విషయంలో ప్రపంచంలోని మొదటి మూడు దేశాలలో భారత్ ఉంది, స్టార్టప్ ఎకోసిస్టమ్ పరంగా ప్రపంచంలోని మొదటి మూడు దేశాలలో మనం కూడా పున్నామని అని మంత్రి పునరుద్ఘాటించారు.

విద్యా మరియు పరిశోధనా సంస్థల అధిపతులు, వివిధ పరిశ్రమల (ఫార్మా, బయోటెక్, అగ్రో, పవర్), శాస్త్రవేత్తలు, సిబ్బంది, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, మనం రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము "నేను ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నాను. మేము 8 దశాబ్దాలుగా ఎదురుచూసిన సీఎస్ఐఆర్‌కు ఇప్పుడు మహిళా డైరెక్టర్ జనరల్ డాక్టర్ కలైసెల్వి నాయకత్వం వహిస్తున్నారు.

సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఇన్‌స్టిట్యూట్ ఏర్పడి దాదాపు 80 సంవత్సరాలు అవుతోంది, ప్రాథమిక మరియు అనువాద పరిశోధనలను తీవ్రంగా కొనసాగించింది మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల దిశగా పని చేస్తోంది. రసాయన శాస్త్రం, రసాయన సాంకేతికతలకు సంబంధించిన ప్రాథమిక మరియు అనువర్తిత పరిశోధన రంగాలలో సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ అత్యుత్తమంగా ఉందని ఆయన తెలిపారు. "కాన్సెప్ట్ టు వాణిజ్యీకరణ" పద్ధతిలో పారిశ్రామిక ప్రాజెక్టులను చేపట్టేందుకు ఇన్‌స్టిట్యూట్ అత్యాధునిక పైలట్ ప్లాంట్ సౌకర్యాలను కలిగి ఉందని కూడా ఆయన తెలియజేశారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ ఏ సీ ఎల్ ద్వారా ఇటీవల ప్రారంభించబడిన హైడ్రాజైన్ హైడ్రేట్ ప్లాంట్‌ను సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ లో అభివృద్ధి చేసిన నూతన సాంకేతిక ఆధారంగా రూపొందించినట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు. బోవెన్‌పల్లి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వాయురహిత గ్యాస్ లిక్విఫికేషన్ ప్లాంట్ (ఎఫిజిటి) టెక్నాలజీ ఆధారిత ప్లాంట్ గురించి ప్రధాన మంత్రి తన ప్రముఖ నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో ప్రస్తావించారని ఆయన చెప్పారు.

ఎయిడ్స్ నిర్వహణలో అవసరమైన ఏ జెడ్ టీ వంటి ప్రాణాలను రక్షించే జెనరిక్ ఔషధాల కోసం సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ అనేక స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసిందని, ఇది ప్రపంచ మార్కెట్లో ఔషధ ధరను తగ్గించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ సూచించారు.

కైక్సిన్ కోసం యాంటీ-వైరల్ డ్రగ్స్ , కోవిడ్-19 వ్యాక్సిన్ సహాయకులు వైరస్ వ్యాప్తిని పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించాయి ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన పరిష్కారాలను అతి తక్కువ సమయంలో సామాన్యులకు అందించేందుకు మహమ్మారి సమయంలో సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ పరిశ్రమతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, 1990లో సీ ఎస్ ఐ ఆర్ - ఐ ఐ సీ టీ కి మాంట్రియల్ ప్రొటోకాల్ తీర్మానాలను పరిష్కరించేందుకు స్థాపించబడిన జాతీయ ప్రయోగశాలలో ఇన్స్టిట్యూట్ యొక్క ఫ్లోరో & అగ్రో కెమికల్స్ డివిజన్ మొట్టమొదటిది. ఓజోన్ క్షీణత లో క్లోరోఫ్లోరో కార్బన్‌లకు (CFCలు) ప్రత్యామ్నాయాలుగా బాగా పరిగణించబడిన సిఫార్సు చేయబడిన హైడ్రోఫ్లోరోకార్బన్‌ల (HFCలు) కోసం స్వదేశీ మరియు అంతర్జాతీయంగా సమర్థమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే బాధ్యతను ఈ డిపార్ట్‌మెంట్ కు అప్పగించటం జరిగింది.

ప్రతి నెల గర్భిణీల ఆరోగ్యం తనిఖీ లు చేయించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): స్థానిక బెలగాం చర్చివీది పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పర్యవేక్షణ చేశారు. ప్రతినెలా గర్భిణీల ఆరోగ్య తనిఖీల కొరకు ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న

రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో మహిళలతో ఒక ర్యాలీ నిర్వహించి, బాల్య వివాహాల నిరోధంపై అవగాహన కల్పించారు.

విజ్ఞి స్టేడియంలో....

జిల్లా కేంద్రంలోని విజ్ఞి స్టేడియంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చీఫ్ కోచ్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఫెన్సింగ్(కత్తి సాము) పంటి యుద్ధ క్రీడలను ప్రదర్శించారు. పలువురు మహిళా క్రీడాకారిణులు ఇందులో పాల్గొన్నారు.

భోగాపురంలో....

మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి పద్మావతి నేతృత్వంలో మహిళా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. భోగాపురంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయంశక్తి సంఘాల మహిళలు, ఉపాధిహామీ వేతనదారులు, సచివాలయ మహిళా ఉద్యోగులు, మహిళా వలంటీర్లు, వెలుగు సిబ్బంది సహా 2500 మందితో ర్యాలీ, మానవహారం నిర్వహించి బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమతులు అందజేశారు.



ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీలకు అవసరమైన అన్ని ఆరోగ్య తనిఖీలు, పరీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణ ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని పర్యవేక్షించి, మాతా శిశు సంరక్షణ కార్యాలో వైద్య సిబ్బంది నమోదు చేసిన పరీక్షల వివరాసేలను పరిశీలించారు. గర్భిణీలకు పలు ఆరోగ్య సూచనలు, సలహాలు తెలిపారు. క్రమం తప్పకుండా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కాల్షియం మాత్రలు వేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసుపత్రి ప్రసవాలు, సాధారణ ప్రసవాలు ఆరోగ్య దాయకమని, వేసవిరోత్మా ఢ్రాగునీరు అందుబాటులో ఉంచుకుంటూ ఎప్పటికప్పుడు ఢ్రాగాలని, హై రిస్క్ గర్భిణీలు మరింత జాగ్రత్తలు పాటించాలని, తగినంత విశ్రాంతి అవసరమని పలు సూచనలు చేశారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు గర్భిణీల గృహ సందర్శనలు చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని, ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా వెంటనే వైద్యులకు తెలియజేయాలని. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. బి. పవన్, డా. బి. నిహారిక, సూపర్ వైజర్లు పుష్ప, జయగౌడ్, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మచిలీపట్టణం ప్రధాన పార్క్ ఏరియాని క్రాకర్స్ నిషేధిత ప్రాంతంగా ప్రకటించాలి!

పార్క్ లో పైలాన్

పక్షుల ఆవాసమైన వృక్షాలు

మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): కృష్ణా జిల్లా కేంద్రం నగరం మచిలీపట్టణం లోని రవీంద్రనాథ్ ఠాగూర్ రోడ్ ప్రక్కన వున్న ప్రధాన ఉద్యానవనం నగర ప్రజల కు ఏకైక వినోదం ప్రాంతం. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, బాలబాలికలకు కావలసిన ఆట పరికరాలు, అన్ని వయసుల వారికి అవసరమైన అనేక సౌకర్యాలు అమర్చిన సుందరమైన ప్రాంతం. ఇక్కడ జిమ్, వాటర్ ఫౌంటైన్,వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఆడిటోరియం, ఆహ్లాదాన్ని కలిగించే రంగు రంగుల పూల, క్రోటన్ మొక్కల తో పాటు వీనులకు విందుకలిగించే అతి పురాతన సౌండ్ సౌండ్ సిస్టం ద్వారా లీలగా విన్పించే పాతకాలపు సినిమా పాటలతో అన్ని వయస్సుల వారికి ఆహ్లాదం కలిగిస్తున్న నగర ప్రజలకు ఏకైక వినోదం అస్వాదించే ప్రదేశం.

అలాగే ఈ పార్క్ లోని వృక్షాల మీదకు ఉదయం ఆహారం కోసం వెళ్లి సేదతీరెందుకు సాయం సమయంలో తిరిగి వచ్చే వివిధరంగా జాతుల వేలాది పక్షులు కిల్లకిలా రావాలు చేస్తూ తిరిగి వచ్చి అవి చేసే ఆ శబ్దాలు పార్క్ కి వచ్చిన వారికి ఎంత ఆహ్లాదం కల్గిస్తుందో మాటల్లో వర్ణించలేము.

అయితే ఈ పార్క్ కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ మధ్యన వున్న ప్రధాన రహదారి ప్రక్కన ఉండటంతో ఆ రోడ్డు మీద వెళ్లే వివాహ ఇతర కార్యక్రమాల ఊరేగింపుల సందర్భంగా ముఖ్యంగా సాయంత్రపు వేళల్లో మోగించే బాణంసంచా తో వాటికి తీవ్ర భయాందోళనలు కలిగించి ఒక్కసారే వేలాది పక్షులు చెట్లమీదనుండి అయోమయంగా లేచిపోవటం పక్షి ప్రియులకు, పార్క్ లో వున్న సందర్శులకు భాధ కల్గిస్తాందని పలువురు ఆవేదన, ఆగ్రహం చేస్తున్నారు.

అనలే అంతరిస్తున్న పక్షి జాతులు అరుదుగా దర్శనం ఇస్తుంటే, పార్క్ లో వృక్షాలు పదిలం అన్న నమ్మకంతో అవి అక్కడ విశ్రాంతి పొందుతుండగా ఆ చెట్లలో నుండి అకస్మాత్తుగా దూసుకు పోయే అవాయి జువ్వాయిలు, రోడ్ మీద చేసే భారీ శబ్దాలతో కూడిన కాంతులకు అపక్షులు తీవ్ర గందరగోళానికి గురై చీకట్లో లేచిపోవటం భాద కల్గిస్తాందని పక్షి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

వెంటనే నగరపాలక సంస్థ వారు, ఇతర సంభందిత శాఖలు ఈ విషయంలో ముందుకొచ్చి కనీసం రమణయ్య నాయుడు సెంటర్ నుండి రాజా సెంటర్ వరకు పాఠాసుల రహిత ప్రాంతం(నో క్రాకర్స్ ఫైర్ ఏరియా)గా గుర్తించాలని అందుకు ఈ రెండు ప్రదేశాల్లో బోర్డులు పెట్టి కఠినంగా ఈ నిభందన అమలు చేసి పార్క్ లోని చెట్లమీద రాత్రి వేళల్లో ఆవాసం ఉంటున్న వేలాది పక్షుల విశ్రాంతికి భంగం కలుగకుండా చూడాలని కోరుతున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ENDOWMENTS DEPARTMENT
E-PROCUREMENT TENDER NOTICE
Re construction of Sri Neelakanteswara Swamy Temple, Pittalavalasa (V), Paravathipuram (M), Parvathipuram Manyam District
NIT NO. COE/430/2021 Dt.10.08.2022
For further details log onto website
"https://tender.apeprocurment.gov.in"
For further details contact Ph. 9490496518
EXECUTIVE AUTHORITY
Sri Neelakanteswara Swamy Temple, Pittalavalasa (V)

ఈ నెల 12, 13 తేదీలలో పోలింగ్ స్టేషన్ల పరిధి లో లోకల్ హాలిడే

విజయనగరం: పట్టభద్రుల ఎంఎల్.సి ఎన్నికను పురస్కరించుకుని పోలింగ్ రోజు అనగా ఈ నెల 13 న, పోలింగ్ ముందు రోజు 12 న లోకల్ హాలిడే గా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో పోలింగ్ జరుగుతున్న 72 పోలింగ్ స్టేషన్ల పరిధి లో ఈ సెలవు వర్తిస్తుందని తెలిపారు. మిగిలిన కార్యాలయాల విధులు యధావిధిగా జరుగుతాయని తెలిపారు..

ప్రజా సమస్యలు ను పరిష్కరించగలిగే అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కి ఓటు వేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): సీతానగరం మండలం మరిపివలస గ్రామములో ఉన్నటువంటి బి.ఏడ్ కాలేజ్ లో ఏ.పి.టిడ్కో ఛైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ వారి పర్యటనలో భాగముగా వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ప్రిన్సిపాల్ అల్లు వెంకటరమణ గ్రామ పెద్దలు హెమసుందర్ గార్గ తో కలిసి గ్రాడ్యుయేట్ ఓటర్లకు నిర్వహించిన అవగాహన మరియు ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది .ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికల ప్రచార కార్యక్రమము లో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యములో ప్రపంచములో ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ సమావేశములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక విధానము పై కల్పిస్తున్నటువంటి రాయితీలు గానీ ఉన్నటువంటి అవకాశాలు గానీ ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసి ఆంధ్రప్రదేశ్ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటుగా 340 క్రొత్త పారిశ్రామిక ఒప్పందాలు, రాబోయే రోజులలో 6 లక్షల క్రొత్త ఉద్యోగాల కల్పన 13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం దీనివలన ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాబోతున్నటు వంటి ఉద్యోగాల కల్పన గురుంచి ప్రభుత్వము అమలు చేస్తున్నటువంటి అనేక సంక్షేమపథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని మరియు సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరముగా విద్యావంతులు మరియు గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ని రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరడం జరిగింది. మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ గారి పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఫకీరు నాయుడు ,చుక్క లక్ష్మి నాయుడు ,ఇతర గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు,గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెట్టుబడుల సదస్సుకు సోనోవాల్ భారీ మద్దతు

విజయవాడ, (పీఐబీ): విశాఖపట్నం లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో భారతదేశ అభివృద్ధి కథనం - 'ఇండియా గ్రోత్ స్టోరీ' కోసం బలమైనభూమికని రూపొందించిన సర్బానంద సోనోవాల్ భారతదేశ ఉత్పాదక సామర్థ్యాలు, ఎగుమతులను మెరుగుపరచడానికి రూ. 1.97 లక్షల కోట్లతో 14 రంగాలలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం: సోనోవాల్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాలు, ఆయుష్ మంత్రి సర్బానంద సోనోవాల్ భారతదేశ అభివృద్ధికి బలమైన భూమికని అందించారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ వేడుకలో కీలకోపన్యాసం చేసిన కేంద్ర నౌకాశ్రయాల శాఖ మంత్రి, తయారీ రంగంలో వృద్ధిని పెంపొందించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం రూపొందించిన వినూత్న పథకాలపై ఉద్ఘాటించారు. ప్రపంచ ఆర్థిక సవాళ్లను తట్టుకోవడంలో భారత ఆర్థిక వ్యవస్థ సహజసిద్ధమైన సామర్థ్యం కారణంగానే అది ప్రపంచంలోని వృద్ధి -అభివృద్ధి ప్రభావిత వ్యవస్థగా నిలిచిందని ఆయన అన్నారు.

సోనోవాల్ మాట్లాడుతూ, "అజాదీ కా అమృత్ కాల్‌లో, ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా దేశం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోంది. సరఫరా వ్యవస్థను మెరుగుపరచడానికి రవాణా ఖర్చులను తగ్గించడానికి మన నౌకాశ్రయాలు , రైలు మార్గాలు రహదారులను అభివృద్ధి చేయడం ద్వారా సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడం మన గౌరవనీయమైన ప్రధానమంత్రి దార్శనికత. ప్రధాన మంత్రి గతి శక్తి పథకం మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా, ప్రాజెక్టుల వ్యయాన్ని కూడా తగ్గించింది. మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ప్రతి నగరానికి భవిష్యత్తులో కీలకం. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా, భారతదేశంలోని కోస్తా ప్రాంతాలు కొత్త ఊపుతో అభివృద్ధి కోసం ఈ రేసులో ముందుకు సాగుతాయి.

భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ట స్థితి గురించి మంత్రి మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధిలో వ్యాపార పెట్టుబడులను పెంచాలని కోరారు. "తాజా ఆర్థిక సర్వే ప్రకారం, భారతదేశం గత ఆర్థిక సంవత్సరంలో సేవా రంగంలో అత్యధికంగా 84.8 బిలియన్ డాలర్ల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను పొందింది. ఇది శ్రీ నరేంద్ర మోదీ జి నాయకత్వంలో ప్రభుత్వం పెట్టుబడిదారుల స్నేహపూర్వక విధాన ఫలితం.

భారత ఆర్థిక వ్యవస్థ ఆశావాద దృక్పథాన్ని ప్రతిధ్వనిస్తూ, శ్రీ సోనోవాల్ ఇంకా తన ప్రసంగంలో , "పెట్టుబడి పరిమితులను పెంచడం, నియంత్రణ అడ్డంకులను తొలగించడం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడం ద్వారా భారతదేశం తన రంగాలను ప్రపంచ పెట్టుబడిదారులకు దారులు తెరవడాన్ని కొనసాగిస్తోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా ద్రవ్య విధానం, ప్రపంచ మాంద్యం ఇతర అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంగా ఉంది. 2023లో భారతదేశం విదేశీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తుంది, అలాగే ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక పథకాల అమలు వంటి చర్యల కారణంగాటీ పరిశ్రమలకు ప్రారంభ భారాన్ని తగ్గించడం ఆరోగ్యకర ఆర్థిక వృద్ధిని అంచనా వేయడం ద్వారా వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహిస్తుంది. భారతదేశ తయారీ సామర్థ్యాలు ఎగుమతులను మెరుగుపరచడానికి రూ. 1.97 లక్షల కోట్లతో వైట్ గూడ్స్, టెలికాం ఆటో కాంపోనెంట్స్ తో సహా 14 రంగాలకు ఉత్పత్తి-అనుసంధాన ప్రోత్సాహక పథకం ప్రకటించారు.

మనదేశ సముద్ర ఆర్థిక వ్యవస్థ గురించి సోనోవాల్ మాట్లాడుతూ, "దార్శనికుడు ప్రధాని నరేంద్ర మోదీ జి అమలు చేసిన వివిధ పథకాల కారణంగా నౌకాశ్రయ సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు భారతీయ ఓడరేవులు సన్నద్ధం కావాలి. సముద్రం శతాబ్దాలుగా భారతదేశానికి సంపద, శ్రేయస్సు లకు అనుకూలంగా ఉంది. మన తీరాలు ఈ శ్రేయస్సుకు ఆహ్వాన ద్వారాలుగా పనిచేశాయి. నేడు దేశంలో ఓడరేవుల ఆధారిత అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో ఇవి మరింత విస్తరిస్తాయన్నారు. నేడు, 21వ శతాబ్దపు భారతదేశం కోస్తా జిల్లాల సమగ్ర అభివృద్ధి ఆలోచనను అమలు చేస్తోంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జి దార్శనిక నాయకత్వంలోని ప్రభుత్వం, ఏపీ గతిశక్తి వివిధ మంత్రిత్వ శాఖలను దగ్గర చేసింది, కలిసి పని చేయడం ద్వారా లక్ష్యాలను సాధించడంలో వేగవంతమైన ఫలితాలు సాధించడంతోపాటు ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనాలను అందించింది. ఏపీ గతిశక్తికి సమిష్టి భావం కీలకం. ఇది భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది, పోటీతత్వాన్ని పెంపొందిస్తుంది, ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడేలా భారతదేశం ముందుకు సాగేలా చేస్తుంది" అన్నారు.

విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ 2023లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో పాటు, కేంద్ర సహాయ మంత్రి జి కిషన్ రెడ్డి, దేశంలోని ఇతర వాణిజ్య పరిశ్రమల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

గ్లకోమాతో 11 లక్షల మందికి అంధత్వం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): కంటిలో ఒత్తిడి పెరుగుదలతో వచ్చే గ్లకో మా అంతత్వానికి దారితీస్తుందని దీన్ని నివారించడానికి ఈ వ్యాధి పై అవ గాహన అవసరమని హనుమంత వాక వద్ద ఉన్నఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్. సాయిఅశ్వంత్ తెలిపారు. గ్లకోమా వారోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆస్పత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మనదేశంలో1.12 కోట్ల మంది గ్లకోమా వ్యాధితో బాధపడుతున్నారని వీరిలో 11 లక్షల మంది పూర్తి అంధఃత్వానికి గురి అయ్యారన్నారు. వారసత్వము, మరికొన్ని ఇతర కారణాల వలన ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని ముఖ్యంగా నలభై ఏ ళ్లు దాటిన వారు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవడం అవసర మన్నారు. ప్రారంభ దశలో దీన్ని గుర్తిస్తే ఐ డ్రాప్స్ ను ఉపయోగించి అది పెరగకుండా నివారించవచ్చు అన్నారు. మరికొందరికి లేజర్ అపరేషన్ ద్వారా కంటిలో వచ్చిన ఒత్తిడి తగ్గించి వ్యాధి పెరగకుండా కాపాడవచ్చునారు. ఈ రెండింటికి మెరుగుపడినవారు శాస్త్ర చికిత్స చేయించుకోవాల్సి ఉంటుం దన్నారు. డాక్టర్ కొదాలి శివాని మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన అర్కే బీచ్ వద్ద ఉదయం 5.45 గంటలకు గ్లకోమా అవగాహన వాక్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, సంఘ సేవకులు, విద్యార్థులు పాల్గొనవ లసిందిగా పిలుపునిచ్చారు.

మంత్రి బొత్స జిల్లాకు రాక

విజయనగరం: రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటన నిమిత్తం గురువారం సాయంత్రం జిల్లాకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం గజపతి నగరం, మధ్యహ్నం శ్రీకాకుళం జిల్లా రణస్థలం లో ఏర్పాటయ్యే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఏయూను సందర్శించిన ఎస్‌సిటిఈ సభ్యులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సిటిఈ) సభ్యులు డాక్టర్ చంద్ర ప్రకాష్‌రెడ్డి సందర్శించారు. ముందుగా ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పీసీ ప్రసాద్ రెడ్డి వివరించారు. ఏయూను స్వయంసంవృద్ధిగా చేసే దిశగా స్టార్టవ్, ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్న విధానాలను వివరించారు. విద్యారంగంలో జరుగుతున్న మార్పులు తదనుగుణంగా భవిష్యత్ ఉపాధ్యాయులుగా మారే బిఈడి, ఎంఈడి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన విధానాలపై విస్తృతంగా చర్చించారు. వర్సిటీ తరపున డాక్టర్ ప్రకాష్ రెడ్డిని పీసీ సత్కరించారు. అనంతరం ఏయూ విద్యా విభాగంలో విభాగ ఆచార్యులతో ప్రకాష్ రెడ్డి సమావేశమయ్యారు. నూతన విద్య విధానం ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరించారు. దేశ గతిని మార్చే విధంగా దిశానిర్దేశం చేస్తూ నూతన విద్య విధానం అమలు చేస్తున్న విధానాన్ని తెలియజేశారు.

విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య నాగరాజ కుమారి, ఆచార్య శర్మ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

AGARWAL MAHASABHA, VISAKHAPATNAM
(Regd. Society No : 619 / 1993)
Office : # 49-22-5, Sankaramatam Road, Visakhapatnam - 16
FREE DISTRIBUTION OF WHEEL CHAIR, WALKER & WALKING STICKS
Date & Time : 14.03.2023, Tuesday 9:00 a.m
Venue : Rajasthani Sanskritic Mandal, Maharani Peta, Visakhapatnam
Programme Co-ordinator : Sanjay Agarwal 92466 20123
ఉచిత పంపిణీ కార్యక్రమం 14.03.2023
వీల్‌చైర్
వాకర్
వాకింగ్ స్టిక్
మరిన్ని వివరాలకు, పేరు సమోదుకు : సంజయ్ అగ్రవాల్ 92466 20123
President : Bijendrakumar Gupta
Secretary : Devakinandan Khemka
Programme Chairman : Sumanprakesh Saraogi
Programme Co Chairman : Chandmal Agarwal

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488